మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68

www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక





Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 17 శుక్రవారం | జులై 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 122
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram, Visakhapatanm,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

## కాల్పుల మోతలతో దద్దరిల్లిన
# దండకారణ్యం

◆ భారీ ఎన్‌కౌంటర్ - 11 మంది మావోల మృతి
◆ ఇంకా మృతులు సంఖ్య పెరిగే ఛాన్స్
బీజాపూర్ సుక్మ జిల్లా పూజారి కాంకేర్ అటవీ ప్రాంతంలో ఇరువర్గాల మధ్య ఎన్‌కౌంటర్

2






**చర్ల జనవరి 16 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ఛత్తీస్గడ్ సరిహద్దు ప్రాంతమైన బీజాపూర్ సుక్మ జిల్లా పూజారి కాంకేర్ అటవీ ప్రాంతంలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య భారీ ఎన్కౌంటర్ 11 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని బస్తర్ ఐజి సుందర్ రాజన్ తెలిపారు. గురువారం ఉదయం భద్రత బలగాలు ఆపరేషన్ కాగార్ లో భాగంగా సి ఆర్ పి ఎఫ్, టి ఆర్ జి ఎస్ ఎఫ్ టి సంయుక్త పోలీస్ బలగాలు దండకార ణ్యంలో కుమ్మింగ్ చర్యలు చేపట్టారు. భద్రత బలగాలపై ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డ మావోయిస్టులు ఈ కాల్పులను భద్రత కలగాలని దీటుగా తిప్పికొట్టాయి. కాల్పులలో 11 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు జిల్లా ఎస్పీ కిరణ్ చౌహన్ తెలిపారు. ఇంకా కూంబింగ్ కొనసాగుతుందని అన్నారు. మృతుల సంఖ్య పెరిగే ఛాన్స్ ఉంది. ఏదేమైనా మావోయిస్టులకు వరుస ఘటనలతో ఒక్కసారిగా అతలాకుతలం అవుతున్నారు. నక్సల్స్ 2026- 2027 మావోయిస్టులు వేరువేత కార్యక్రమానికి కేంద్ర బలగాలు శ్రీకారం చుట్టాయి మావోయిస్టులు లేని దండకారణ్యాన్ని నిర్మిస్తామన్న కేంద్ర మంత్రి అమిత్ షా పలు క్యాంపులను సందర్శించి పోలీస్ బలగాలకు కావలసిన సామాగ్రిని నిరంతరం ఏర్పాటు చేస్తూ బలగాలకు పూర్తి స్వేచ్ఛ కల్పించడంతో ఆపరేషన్ కాగర్ ఆపరేషన్

## ఇద్దరు పిల్లలు ఉంటేనే
# స్థానిక ఎన్నికల్లో పోటీ

● ఇద్దరు పిల్లలు లేకపోతే స్థానిక సంస్థల్లో పోటీ లేదు
● త్వరలో చట్టం తీసుకొస్తాం: సీఎం చంద్రబాబు
● దక్షిణాది రాష్ట్రాల్లో తగ్గుతున్న జనాభా
● యూపీ,బీహార్‌రాష్ట్రాలతో పోలుస్తే
● దక్షిణాది రాష్ట్రాల్లో తగ్గుతున్న జనాభా
● జనాభా పెంచుకుంటే అన్నిచోట్లా మనవాళ్లే రాణించగలుగుతారు

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఇద్దరు పిల్లలు లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా చట్టం తెస్తామని, భవిష్యత్‌ను ఊహించి అభివృద్ధి ప్రణాళికలు చేస్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జనాభా పెంచేందుకు ప్రోత్సాహకాలు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అమరావతి, పోలవరం నిర్మాణ పనులు వేగవంతం చేశామని, పోలవరం నుంచి బనకచర్లకు నీళ్లు తీసుకెళ్తే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని, నీరు, జనాభాను సమతుల్యం చేస్తే అద్భుతాలు సృష్టించవచ్చునని అన్నారు. సంపద సృష్టిస్తామని, ప్రజల ఆదాయం పెంచుతామని చెప్పారు. గత ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్‌ను గోదావరిలో కలిపిందని, ఇస్రో మరో ఘనత సాధించిందని, అంతరిక్షంలో స్పేస్ డాకింగ్ విజయవంతం చేసిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

**హై అలర్ట్‌గా తెలంగాణ ఛత్తీస్‌గడ్ సరిహద్దు..**

టెక్నాలజీ వల్ల కొత్త టెన్షన్‌లు వస్తున్నాయని, కనీసం కుటుంబ సభ్యులతో కూడా గడపలేక గొడవలు వస్తున్నాయని, ఒకప్పుడు వాటి గురించే తాను కూడా పదే పదే చెప్పానని సీఎం చంద్రబాబు అన్నారు. మన జనాభా సంఖ్య తగ్గిపోతోందని, అందుకే ఇద్దరు పిల్లలు లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి అనర్హత అనే నిబంధన తీసుకువస్తామని చెప్పారు. ఇలాంటి నిర్ణయాలు చేయకపోతే మనం వెనుకబడుతామన్నారు. యూపీ, బీహార్‌తో పోలిస్తే మన దక్షిణాది రాష్ట్రాల్లో పిల్లలు తగ్గిపోతున్నారు.. ఐటీ రంగంలో భార్యా భర్తలు ఉద్యోగులు అయితే... పిల్లలును కనడంపై దృష్టి పెట్టడం లేదన్నారు. ఈ విషయంలో ఇప్పుడు తాను కూడా ఆలోచించే పరిస్థితికి వచ్చానన్నారు. ఉపాధ్యాయులు ఇటువంటి అంశాలను పిల్లల తల్లిదండ్రులుకు వివరించాలని, సమాజంలో పిల్లలు కనే విషయంలో పాజిటివ్‌గా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. మన జనాభాను పెంచుకోవడం ద్వారా 2047లో మన వాళ్లే అన్నిచోట్లా రాణించే వీలు ఉంటుందని, పాపులేషన్ మేనేజ్మెంట్ గురించి అందరూ మాట్లాడాలనిని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

ఇకపై ఏ పథకం అమలుచేయాలన్నా కుటుంబ పరిమాణాన్ని ప్రామాణికంగా తీసుకుంటామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇదివరకు జనాభా నియంత్రణకు ప్రోత్సాహకాలు ఇచ్చేవాళ్లమని, ఐదుగురు సభ్యులున్న



## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన అధికారులు

**ధర్మారం –నవభూమి:** మండలంలో నిర్వహిస్తున్న ఇందిర మ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని డీపీవో వీర బుచ్చయ్య అన్నారు. గురువారం ఆయన మండలంలోని కటికెనపల్లి, మేడారం, ధర్మారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వ పథకాల సర్వేల విషయంలో పలు సలహాలు, సూచనలు చేశారు. తహసీల్దార్ ఆరీఫోద్దీన్, ఎంపిడీవో ఐనాల ప్రవీణ్ కుమార్, ఎంపీవో కే. రమేష్, కార్యదర్శులు



పాల్గొన్నారు.

మంథని మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో జరుగుతున్న నూతన రేషన్‌కార్డుల సర్వేను చైర్‌పర్సన్ పెండ్రి రమ–సురేష్‌రెడ్డి గురువారం పరిశీలించారు. మున్సిపల్ కమీషనర్ ఎన్. మనోహర్ ప్రభుత్వం నుంచి వచ్చిన జాబితాను వార్డుల్లో కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లతో కలిసి పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ పెండ్రి రమ–సురేష్‌రెడ్డి పరిశీలించి అర్హులందరికి కార్డు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళ ప్రాణం తీసిన 'గారె'.. తింటుండగా గొంతులో ముక్క ఇరుక్కుని..



**హైదరాబాద్‌–నవభూమి:** సాధారణంగా ఆహారాన్ని మింగేటప్పుడు శ్వాసనాళం మూసుకుపోతుంది.. కానీ వేగంగా తినేందుకు ప్రయత్నించడం లేదా తింటూ మాట్లాడేటప్పుడు శ్వాసనాళం మూసుకునే అవకాశం ఉంటుంది. దీంతో ఆహారం శ్వాసనాళంలో ఇరుక్కుపోయి..ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది ఎదురై ఒక్కోసారి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఇటీవల కాలంలో ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా, ఓ మహిళ గారెను తింటూ ముక్క గొంతులో ఇరుక్కుపోయి.. ఊపిరి ఆడక ప్రాణాలు కోల్పోయిన ఘటన ఖమ్మం జిల్లాలో రెండు రోజుల కిందట జరిగింది.గొంతులో గారె ఇరుక్కుని ఊపిరాడక ఓ మహిళ ప్రాణాలు కోల్పోయింది. విస్మయానికి గురిచేసే ఈ ఘటన ఖమ్మం జిల్లాలో చోటుచేసుకోగా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. ఖమ్మం జిల్లా తల్లాడ మండల కేంద్రంలో మొక్కా తిరుపతమ్మ (80)కు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. వారికి వివాహాలు చేసిన తిరుపతమ్మ.. పెద్ద కొడుకు రామకృష్ణ ఇంటి సమీపంలోని చిన్న గదిలో ఒంటరిగా ఉంటోంది. ఆమె చిన్న కుమారుడు శ్రీను కూడా అదే ఊళ్లో ఉంటున్నాడు. ఈ క్రమంలో సంక్రాంతి పండగ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం తన ఇంటిలో వండిన గారెలను తల్లి తిరుపతమ్మకు ఇచ్చివెళ్లాడు.అతడు వెళ్లిపోయిన తర్వాత ఆ గారెలను తింటుండగా గొంతులో ఇరుక్కునిపోయింది. దీంతో వృద్ధురాలు ఊపిరాడక స్పృహతప్పి పడిపోయింది. కొద్దిసేపటి తర్వాత పెద్ద కుమారుడు కుటుంబసభ్యులు దీనిని గమనించి అచేతనంగా పడి ఉన్న ఆమెను ఆసుపత్రికి తరలించారు. అయితే, ఆమె అప్పటికే చనిపోయినట్టు వైద్యులు నిర్ధారించారు. దీనిపై కుమార్తె ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదుచేశారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టినట్టు తల్లాడ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు వెల్లడించారు. గారె ముక్క గొంతుకు అడ్డంపడి చనిపోయిందా? లేదా ఏదైనా కారణం ఉందా? అనేది దర్యాప్తులో తేలుతుందని ఆయన చెప్పారు.గతంలో చికెన్, ఇడ్లీ, చపాతీ ముక్కలు గొంతులో ఇరుక్కుని ప్రాణాలు కోల్పోయిన ఘటనలు చోటుచేసుకున్నాయి. గత నవంబరులో చపాతీ ముక్క గొంతుకు అడ్డంపడి.. సికింద్రాబాద్‌లో ఆరో తరగతి విద్యార్థి ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. అలాగే, అక్టోబర్ నెలాఖరులో నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తిలో దోసె గొంతులో ఇరుక్కుని ఓ వ్యక్తి మృతి చెందాడు. వెంకటయ్య అనే వ్యక్తి మద్యం సేవించిన అనంతరం దోసె తిటుండగా.. అది గొంతులో ఇరుక్కుపోయింది. దీంతో ఊపిరాడక ఇబ్బందులు పడిన వెంకటయ్య.. కొద్దిసేపటికే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఏ ఆహారమైనా సరే తినే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెప్తున్నారు. గొంతులో ఇరుక్కుంటే ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు.

## తెలంగాణ స్టూడెంట్‌కి సూపర్ ఛాన్స్.. ప్రధాని మోదీతో ముఖాముఖి.. ప్రశ్నలకు సమాధానాలు..!

**హైదరాబాద్‌–నవభూమి:** దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తెలంగాణకు చెందిన విద్యార్థిని కలుసుకుంది. కేవలం కలవటమే కాదు.. ఆయనతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని.. మోదీని ప్రశ్నలు కూడా అడిగింది. ఏటా నిర్వహించి పరీక్షా పే చర్య కార్యక్రమంలో భాగంగా.. నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలానికి చెందిన మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థిని.. ప్రధాని మోదీని కలిసింది. ఈ సందర్భంగా.. ప్రధానితో మాట్లాడింది. అంజలి ప్రధానిని కలవటంపై ఆమె చదువుకుంటున్న పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.దేశ ప్రధానమంత్రిని కలవటమంటే మాటలు కాదు. ఆయనను కలిసేందుకు రాష్ట్రాల సీఎంలే అపాయింట్ మెంట్లు తీసుకోవాల్సి ఉంటుంది. ఇక.. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. గొప్ప గొప్ప నాయకులకే ప్రధానమంత్రిని కలిసే అవకాశం రాదు. కానీ.. ఇంటర్మీయట్ చదువుతున్న ఓ సాధారణ విద్యార్థినికి దక్కడం సూపర్ ఛాన్సే కదా. ఆ సూపర్ ఛాన్స్.. తెలంగాణ విద్యార్థిని అంజలికి దక్కింది. కలవటమంటే.. అదేదో దూరం నుంచి కనిపించిన స్మైల్ ఇవ్వటమో.. షేక్ హ్యాండ్ ఇచ్చి వెళ్లిపోవటమో కాదు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ముఖాముఖి మాట్లాడే అరుదైన అవకాశం దక్కింది. తెలంగాణలోని నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలానికి చెందిన విద్యార్థిని అంజలి.. ఇటీవల ఢిల్లీలో జరిగిన "పరీక్ష పే చర్చ" కార్యక్రమంలో పాల్గొంది. కార్యక్రమంలో భాగంగా.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడింది. విద్యార్థుల్లో పరీక్షకు సంబంధిత ఒత్తిడిని తగ్గించడం, వారి విద్యా ప్రమాణాలకు సహాయక వాతావరణాన్ని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్న ఈ కార్యక్రమంలో.. ప్రధాని మోదీని కలిసే ఛాన్స్, ఆయనతో సంభాషించే అవకాశం అంజలికి లభించింది.ప్రస్తుతం మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతున్న అంజలిని.. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఎంపిక చేసింది. అంజలి 8వ తరగతి నుంచి మోడల్ స్కూల్‌లో చదువుకుంటోంది. అయితే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అంజలి కలవడంపై ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి, ఆమె గైడ్ టీచర్ సీత హర్షం వ్యక్తం చేశారు. అంజలి సాధించిన విజయం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇంత గౌరవప్రదమైన కార్యక్రమంలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రాతినిధ్యం వహించినందుకు అంజలిని అభినందించారు.పరీక్షా పే చర్చా కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, విద్యార్థులకు మధ్య ప్రశ్నా– సమాధానం సెషన్ ఉంటుంది. బోర్డు పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులతో ప్రధాని మోదీతో మాట్లాడతారు. ఈ కార్యక్రమంలో.. ముఖ్యంగా పరీక్షల ఒత్తిడి, ఇతర సమస్యలకు సంబంధించిన విషయాలను చర్చిస్తారు. పరీక్షల ఒత్తిడిని తగ్గించడానికి, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు జీవితాన్ని 'ఉత్సవ్'గా జరుపుకునేలా ప్రోత్సహించడానికి ఈ పీపీసీని ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని గత ఏడేళ్లుగా నిర్వహిస్తుండగా.. అద్భుతమైన విజయాన్ని సాధించిందని విద్యా మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక ప్రకటనలో తెలిపింది. స్వదేశీ గేమ్ సెషన్లు, మారథాన్ రన్లు, మీమ్ పోటీలు, నుక్కడ్–నాటకాలు, యోగా–కమ్–మెడిటేషన్ సెషన్లు, సీబీఎస్ఈ, కేవీఎస్, ఎన్వీఎస్‌ల గాన ప్రదర్శనలు, పోస్టర్ తయారీ పోటీలు, మానసిక ఆరోగ్య కౌన్సెలింగ్, ప్రత్యేక అతిథులతో వర్క్ షాప్‌లు, స్ఫూర్తిదాయకమైన సినిమా సిరీస్‌ల ప్రదర్శనలు ఇందులో నిర్వహిస్తారు.

# బెజవాడ హైవే పై భారీ ట్రాఫిక్ జాం



**హైదరాబాద్‌–నవభూమి:** పండగ వస్తుందంటే చాలు ఊరు గుర్తుకు వస్తుంది. క్యాలెండర్‌లో ఎన్ని పండగులు ఉన్నా దసరా.. దీపావళి.. సంక్రాంతి లెక్క వేరు. మిగిలిన రెండు పండగుల లెక్క ఎలా ఉన్నా.. సంక్రాంతి వేళకు మాత్రం ఏదోలా ఊరికి వెళ్లాలన్న పట్టుదల ప్రతి ఒక్కరిలో కనిపిస్తూ ఉంటుంది. దీనికి తోడు ఎప్పుడూ వచ్చే సెలవులకు అదనంగా సెలవులు రావటంతో ఈసారి సంక్రాంతికి సొంతూరుకు వెళ్లే జోరు మరింత పెరిగింది. దీంతో పండక్కి ముందు హైదరాబాద్ హైవేలు ఎంతలా కిటకిటలాడాయో తెలిసిందే. సంక్రాంతి ముందు రెండు రోజులు భారీ జామ్ అయ్యాయి. మా అబ్బాయిని ఓపెన్ ఏఐ చంపేసింది.. పూర్ణిమా రావు సంచలనం ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. సంక్రాంతి పండుగను ఘనంగా జరుపుకున్న ఏపీ వాసులు తిరిగి హైదరాబాద్ కు వచ్చేందుకు ప్రయాణమయ్యారు. దీంతో.. ఏపీ నుంచి హైదరాబాద్ కు వచ్చే రోడ్లు మొత్తం కిక్కిరిసిపోతున్నాయి. ఆర్టీసీ బస్సులు.. ప్రైవేటు బస్సులు.. కార్లు ఇతర ప్రైవేటు వాహనాలతో పాటు బైకుల రద్దీ జోరుగా ఉంది. దీంతో. 65వ నంబరు జాతీయ రహదారి.. ఉమ్మడి నల్గొండ జిల్లా చిట్యాల శివారులోని రైల్వే బ్రిడ్జి వద్ద కంటైనర్ ఇరుక్కుపోయింది. దీంతో.. రోడ్డుకు ఇరువైపులా నాలుగు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి.. వాహనదారులకు ప్రత్యక్ష నరకాన్ని చూపించింది. %ూశ్రీంశీ =ఋఃం% – శంషాబాద్ ఎయిర్ పోర్టులో ఫాస్ట్ ట్రాక్ ఇమ్మిగ్రేషన్ షురూ క్రేన్ సాయంతో పోలీసులు వాహనాన్ని తొలగించి.. ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. ఏపీ నుంచి హైదరాబాద్ కు వచ్చే వాహనాల రద్దీకి అనుగుణంగా జాతీయ రహదారులపై ఉండే టోల్ గేట్ల వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టారు. అయినప్పటికి.. వాహనాల జోరుతో భారీ జాంలు అయ్యాయి. నల్గొండ జిల్లా గూడూరు.. పంతంగి.. కొర్లపహాడ్ టోల్ ప్లాజాల మీదుగా గురువారం ఒక్కరోజున లక్ష వాహనాలు హైదరాబాద్ కు వెళ్లాయి. గూడూరులో టోల్ ప్లాజా వద్ద రద్దీని తప్పించేందుకు వంద అడుగుల దూరంలోనే ఫాస్టాగ్ స్కాన్ అయ్యేలా జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ.. రద్దీని తట్టుకోలేని పరిస్థితి. %ూశ్రీంశీ =ఋఃం% – కొల్లేరు ఆక్రమణలపై సుప్రీం సీరియస్.. ఉక్కుపాదంతో అణిచేయండి ఏపీ నుంచి వరదలా వస్తున్న వాహనాల జోరుకు తగ్గట్లే జాతీయ రహదారి మీద పోలీసు బందోబస్తు భారీగా ఏర్పాటు చేశారు. 200 మంది పోలీసులను హైవే మీద పెట్రోలింగ్ కోసం ఏర్పాటు చేశారు. చౌటుప్పల్ మండలం పంతంగి ప్లాజా వద్ద సాధారణంగా రోజుకు 20 వేల వాహనాలు ప్రయాణమవుతుంటాయి. గురువారం మాత్రం అందుకు అదనంగా మరో 10 వేల వాహనాలు ప్రయాణాలు చేసినట్లుగా చెబుతన్నారు. ఇక.. కేతే పల్లి మండలం కొర్లపహాడ్ టోల్ ప్లాజాలో సాధారణంగా 17వేల వాహనాలు వెళుతుంటాయి. గురువారం మాత్రం ఏకంగా 50 వేల వాహనాలు వెళ్లటం గమనార్హం. బుధవారం కనుమ కావటంతో అందరూ ఊళ్లలోనే ఉండిపోయారు. గురువారం ఉదయం నుంచి ఊర్ల నుంచి హైదారబాద్ కు బయలుదేరారు. గురు.. శుక్రవారాల్లో ఇంటి నుంచి పని చేసే అవకాశం ఉన్న వారంతా ఊళ్లలోనే ఉండిపోయినట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం మరోసారి భారీ వాహనరద్దీ ఉంటుందన్న అంచనా వేస్తున్నారు.


## కుమార్తె విషయంలో జగన్ భావోద్వేగం... వైరల్ పిక్!



**హైదరాబాద్‌–నవభూమి:** ఏపీ మాజీ ముఖ్య మంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రస్తుతం కుటుంబంతో సహా లండన్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఇటీవల సతీమణితో కలిసి విదేశాలకు వెళ్లిన ఆయన.. తన కుమార్తె డిగ్రీ పట్టా పుచ్చుకున్న సందర్భంగా ఆన్ లైన్ వేదికగా స్పందించారు. దీనికి సంబంధించిన పోస్ట్, పిక్ వైరల్ గా మారాయి. .. ఏపీ మాజీ సీఎం జగన్ ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో ప్రపంచ ప్రతిష్టాత్మక కింగ్స్ కాలేజ్ నుంచి తన కుమార్తె వర్షారెడ్డి మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఫైనాన్స్) పట్టా పుచ్చుకున్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన సతీమణి వైఎస్ భారత్, ఇద్దరు కుమార్తెలతో దిగిన ఫోటోను పంచుకున్నారు. కార్యకర్త ప్రాణమంటూ లోకేష్ భావోద్వేగ లేఖ ఈ సందర్భంగా స్పందించిన జగన్... "అత్యంత ప్రతిష్టాత్మకమైన కింగ్స్ కాలేజ్ లండన్ లో చదివి పట్టభద్రురాలవడంతో పాటూ.. డిస్టింక్షన్ లో ఉత్తీర్ణత సాధించి మాకు ఎంతో గర్వకారణం అయ్యావు.. ఆ దేవుడి ఆశీస్సులు నీపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని జగన్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. కాగా... వర్షారెడ్డి స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు వైఎస్ జగన్ ఇటీవల తన సతీమణితో కలిసి లండన్ వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వీరిరువురూ ఈ నెలాఖరులోగా తిరిగి భారత్ వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. మరోపక్క వర్ష విషయంలో జగన్ కు హృదయపూర్వక అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# సైఫ్ కేసులో నిందితుడు అరెస్ట్

**హైదరాబాద్‌–నవభూమి:** ప్రముఖ నటుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత సైఫ్ అలీ ఖాన్ కేసుతో సినీ పరిశ్రమ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆయనపై ఓ దుండగుడు కత్తితో తీవ్రంగా దాడి చేయడం సంచలనంగా మారింది. ఈ కేసులో తాజాగా కీలక పరిణామం చోటుచేసుకుంది.
ప్రముఖ నటుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత సైఫ్ అలీ ఖాన్ కేసుతో సినీ పరిశ్రమ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆయనపై ఓ దుండగుడు కత్తితో తీవ్రంగా దాడి చేయడం సంచలనంగా మారింది. ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. సైఫ్ మీద దాడి చేసిన నిందితుడ్ని ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు అరెస్ట్ చేశారని సమాచారం. ప్రస్తుతం నిందితుడ్ని అక్కడి బాంద్రా పోలీసు స్టేషన్‌లో ప్రశ్నిస్తున్నారని తెలుస్తోంది. దీనికి



సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా బయటకు రాలేదు.

**కోటి డిమాండ్!**

సైఫ్ అలీ ఖాన్ ఇంట్లోకి చొరబడిన నిందితుడు భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. సైఫ్ ఫ్లాట్‌లోకి వచ్చిన నిందితుడు.. మొదట పని మనిషి ఎలియామ్ ఫిలిప్స్‌పై కత్తితో అటాక్ చేశాడని పోలీసులు తెలిపారు. ఆమెను బంధించిన దుండగుడు.. కోటి రూపాయలు ఇస్తేనే వదిలేస్తానంటూ బెదిరించాడు. అప్పుడే అక్కడికి వచ్చిన సైఫ్ అతడ్ని ధైర్యంగా ఎదిరించాడు. దీంతో దాడికి తెగబడిన దుండగుడు.. సైఫ్‌ను పొడిచి మెట్ల గుండా అక్కడి నుంచి పరారయ్యాడు. తీవ్రంగా గాయాలపాలైన సైఫ్‌ను ఆటోలో ఆస్పత్రికి తరలించారు. కారు అందుబాటులో లేకపోవడంతో ఆటోలో హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అతడికి మెడ, వెన్నెముక భాగంలో సర్జరీ అయిందని.. ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు వెల్లడించారు.

# కొత్త రేషన్ కార్డులపై ప్రభుత్వం కీలక నిర్ణయం

**కరీంనగర్–నవభూమిబ్యూరో:** జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. తెలంగాణలో 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. ప్రజా పాలనపై ప్రతిపక్షాలు కావాలని రాజకీయం చేస్తున్నాయని విమర్శించారు. పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని స్పష్టం చేశారు.కుల సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు.
కాగా.. ఆరు గ్యారెంటీలను రేవంత్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే పలు హామీలను రేవంత్ ప్రభుత్వం అమలు చేసింది. ఈ మేరకు రేషన్ కార్డులపై రేవంత్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. కొత్త రేషన్ కార్డులను ఈ నెల26 నుంచి జారీ చేస్తున్నట్లు ప్రకటించింది. అందుకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే.



కులగణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్లతోపాటు జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు క్షేత్రస్థాయి పరిశీలన కోసం పంపనుంది. మండల స్థాయిలో ఎంపీడీఓతోపాటు యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లేదా జీసీఎస్ఓ పర్యవేక్షకులుగా ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

**రైతులు మద్దతు ధరకు కందులను అమ్ముకోవాలి: మంత్రి పొన్నం**

సిద్దిపేటలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో కంది కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కందుల మద్దతు ధర 7,550 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, రైతులు మద్దతు ధరకు కందులను అమ్ముకోవాలని అన్నారు. వడ్లకు 48 గంటల్లో పేమెంట్ చేశామని, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇచ్చామని మంత్రి తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసా ఇస్తామని ప్రకటించారు. వ్యవసాయ భూముల అన్నింటికి, రైతు భరోసా అర్హులైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు (%=ఛ్ఙశీఅ ఋతీఎం%) అందిస్తామని, భూమిలేని రైతు కూలీలకు రూ 12,000 చెల్లిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.
కాగా జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు.

## కాల్పుల మోతలతో దద్దరిల్లిన దండకారణ్యం

(1వపేజీ తరువాయి)ఆకర్ష పేర్లతో తెలంగాణ, మహారాష్ట్ర, చత్తీస్గడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో పోలీస్ సంయుక్త వలగాల ఆపరేషన్ కొనసాగుతుంది. ఈ ఆపరేషన్ లో వరుసగా పోలీసులదే పై చేయిగా విజయం వరిస్తూ వస్తుంది దండకారణ్యంలో సుమారు 4600 గ్రామాలు ఇంకా చీకటి లోనే అక్కడ ఆదివాసి గిరిజన ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారు. అంటే దీనికి పూర్తి బాధ్యత మావోయిస్టులు, వహించాలని బస్తార్, ఐ జి సుందర్ రాజన్ తెలియజేశారు. వరుస ఘటనలతో బెంబేలెత్తిపోతున్న దండకారణ్య ప్రాంత ఆదివాసి ప్రజలు, ఒకపక్క పోలీసులు మరోపక్క మావోయిస్టులు కాల్పుల మోతలతో రోజు రోజు భయభ్రాంతులకు గురవుతూ వారి జీవన మనుగడపై తీవ్ర ఒత్తిడికి గురవుతున్నట్టు ఆదివాసి ప్రజలు వెలబుచ్చుకుంటున్నారు,

## ఇద్దరు పిల్లలు ఉంటేనే స్థానిక ఎన్నికల్లో పోటీ

(1వపేజీ తరువాయి)కుటుంబానికి 25 కిలోల బియ్యం ఇచ్చేవాళ్లమని, అంతకంటే ఎక్కువ సంఖ్య ఉంటే అంతకుమించి ఇచ్చేవాళ్లం కాదని అన్నారు. ఇద్దరి కంటే ఎక్కువమంది పిల్లలుంటే ఎన్నికల్లో పోటీకి అనర్హుల్ని చేస్తూ చట్టం తెచ్చామని, అది అప్పటి పరిస్థితి అని అన్నారు. కానీ ఇప్పుడు జనాభా కావాలని, ఇప్పుడు కనీసం ఇద్దరు పిల్లలుంటేనే పోటీకి అర్హత కల్పిస్తామని అన్నారు. 2026లో రాష్ట్రంలో ఒక జంటకు సగటున 1.51 మంది జన్మిస్తే (టోటల్ ఫెర్టిలిటీ రేట్–టీఎఫ్ఆర్)... 2051 నాటికి అది 1.07కి తగ్గిపోతుందని అంచనాలు చెబుతున్నాయన్నారు. ఇది ప్రమాదకరమని, ఒక జంటకు సగటున 2.1 మంది పిల్లలు జన్మిస్తేనే... జనాభా సక్రమ నిర్వహణ సాధ్యపడుతుందన్నారు.

## జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకోసం కృషిచేయాలి


**హైదరాబాద్‌–నవభూమి:** జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకోసం నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్షులు కృషిచేయాలని ఆలిండియా ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్‌సూచించారు. గురువారం నూతనంగా ఎన్నికైన కవాడిగూడ, గాంధీనగర్, అడిక్‌మెట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు సలంద్రి దిలీప్‌యాదవ్, నవీన్‌కుమార్, పాశం సాయికృష్ణయాదవ్ తదితరులు డాక్టర్ లక్ష్మణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను శాలువాతో సత్కరించి సన్మానించారు.

## వైద్య ఖర్చులకు దాతల సాయం కోరుతున్న తల్లిదండ్రులు



**హైదరాబాద్‌–నవభూమి:** అన్న కూతురిని ప్రేమించిన యువకుడి తండ్రి, వారి ఇంటిపై పెట్రోల్ పోసి యువతి చిన్నాన్న నిప్పు పెట్టిన ఘటనలో కాలిన గాయాలతో ఆస్పత్రి పాలైన చిన్నారి చాందిని(4) కోలుకుంటోంది. అయితే, తమ కుమార్తెకు చికిత్సకు దాతలు సాయం చేయాలని చాందిని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. అల్వాల్ పోలీసుస్టేషన్ పరిధి గోపాల్‌నగర్, ఎరుకల బస్తీలో జనవరి 14న జరిగిన ఘటనలో ప్రదీప్ అనే యువకుడి తండ్రి ప్రకాశ్(60), వారి ఇంటికి సమీపంలో ఆడుకుంటున్న చాందిని కాలిన గాయాలతో ఆస్పత్రి పాలైన సంగతి తెలిసిందే. చాందినిని తల్లిదండ్రులు ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా వైద్యులు శస్త్ర చికిత్స చేశారు.
కూలి పనులు చేసుకుని జీవించే తాము.. కుమార్తె వైద్యానికి ఇప్పటికే రూ.2లక్షలు ఖర్చు పెట్టామని చాందిని తల్లిదండ్రులు దిలీప్, శాంతమ్మ 'ఆంధ్రజ్యోతి' వద్ద వాపోయారు. ఐసీయూలో ఉండడంతో ప్రతీ రోజు కనీసం రూ.15వేలు ఆస్పత్రికి చెల్లించాల్సి ఉందన్నారు. చాందిని చికిత్సకు దాతలు ఆర్థిక సాయం చేయాలని వేడుకుంటున్నారు. ఫోన్ పే, గుగూ ల్ పే నెంబర్ 7684052533, అకౌంట్ నెంబర్ 50100526253660 హెచ్‌డీఎఫసీ, రాజేంద్రనగర్ శాఖ ఐఎఫఎసీ కోడ్ హెచ్‌డీఎఫసీ0001031కు దాతలు ఆర్థిక సాయం పంపాలని కోరారు. ఇక, 50 శాతం కాలిన గాయాలతో గాంధీ ఆస్పత్రిపాలైన ప్రదీప్ తండ్రి ప్రకాశ్‌కు చికిత్స కొనసాగుతోంది. మరోపక్క, ఈ కేసులో ప్రధాన నిందితుడైన వివేకానంద(37) అల్వాల్ పోలీసస్టేషన్‌కు వచ్చి గురువారం లొంగిపోయాడు. పవన్(29), ఏల్లేష(31)ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ముగ్గురినీ రిమాండ్‌కు తరలించారు.
ఫెర్టిలిటీ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం.. హైదరాబాద్ షేక్‌పేటలో భారీ అగ్నిప్రమాదం (%ఖీఱతీవ ూఎఱఅంవత్%) జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున ఫిలింనగర్ పరిధిలోని ఓ బిల్డింగ్ మొదటి అంతస్తులో ఉన్న జుహి ఫెర్టిలిటీ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.

## ఫెర్టిలిటీ సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం..



**హైదరాబాద్‌–నవభూమి:** హైదరాబాద్ షేక్‌పేటలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున ఫిలింనగర్ పరిధిలోని ఓ బిల్డింగ్ మొదటి అంతస్తులో ఉన్న జుహి ఫెర్టిలిటీ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. క్రమంగా అవి పక్కనే ఉన్న ఆకాశ్ స్టడీ సెంటర్‌లో మంటలు అంటుకోవడంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో ప్రాంతంలో పెద్ద ఎత్తున పొగలు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.
అయితే భారీగా పొగతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందులు ఎదురయ్యాయి. మెట్ల ద్వారా మొదటి అంతస్తుకు వెళ్లేందుకు సిబ్బంది ప్రయత్నించినప్పటికీ వీలుకాకపోవడంతో నిచ్చెన సాయంతో పైకిఎక్కి ఫెర్టిలిటీ సెంటర్ అద్దాలు పగులగొట్టి లోపలికి వెళ్లారు. అతికష్టం మీద మంటలను అదుపుచేయగలిగారు. అయితే అదే బిల్డింగ్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న రిలయన్స్ ట్రెండ్స్‌కు మంటలు వ్యాపించకుండా జాగ్రత్తపడ్డారు. అదేవిధంగా పక్కనే బాయిస్, గర్ల్స్ హాస్టల్స్ ఉండటంతో అప్రమత్తమైన అధికారులు వారందరినీ ఖాళీ చేయించారు. కాగా, విద్యుదాఘాతంతోనే మంటలు చెలరేగాయని అధికారులు వెల్లడించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదని తెలిపారు.



## 15 ఏళ్లుగా 50కి పైగా అమ్మాయిలను చెరబట్టి!

**నాగ్‌పూర్ - నవభూమి:** అతడొక సైకాలజిస్టు.. వ్యక్తిత్వ వికాస నిపుణుడు కూడా.. వయసు 45 ఏళ్లు.. దాదాపు 15 ఏళ్లుగా అతడి ఇంటి వద్దే క్లినిక్ నిర్వహిస్తూ చాలా మంది విద్యార్థినులకు క్లాసులు తీసుకుంటూ ఎంతో మంచి పేరు తెచ్చుకున్నాడు. దీంతో నాగ్‌పూర్ చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా సమీప హాస్టళ్లలో ఉంటూ క్లాసులకు వచ్చే వారు.. అయితే కొన్ని వారాల క్రితం ఓ యువతితో అసభ్యకరంగా ప్రవర్తించడంతో అతడి అసలు బండారం



బయటపడింది. ప్రస్తుతం నాగ్‌పూర్ సెంట్రల్ జైల్లో ఉన్న అతగాడి కీచక పర్వం తాజాగా వెలుగులోకి వచ్చింది.దాదాపు 15 ఏళ్లుగా 50 మందికి పైగా అమ్మాయిల్ని క్లాసుల పేరుతో రప్పించి వారితో అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాటు లైంగికంగా వాడుకోవడం, ఫొటోలు, వీడియోలు తీసి బెదిరింపులకు పాల్పడ్డాడు. సాయంత్రం తర్వాత క్లాసుల పేరుతో అమ్మాయిలను క్లినిక్‌కు రప్పించే అతడు.. రాగానే వారికి రంగు లేని ఓ ద్రావణాన్ని ఇచ్చేవాడు.. అది తాగి స్పృహ కోల్పోయిన వారితో అసభ్యంగా ప్రవర్తిస్తూ ఫొటోలు తీసుకునే వాడు.. ఆ తర్వాత వారిని బెదిరింపులకు గురి చేస్తూ లైంగికంగా వాడుకునేవాడు.. చివరికి ఓ బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడికి సహకరించిన భార్య, మరో మహిళ పరారీలో ఉన్నారు.

## ఏకాభిప్రాయం ద్వారా 'ఇండియా బ్లాక్' లీడర్‌ను ఎన్నుకుంటాం: తేజస్వీ యాదవ్



**పాట్నా-నవభూమి:** ప్రతిపక్షాల కూటమి 'ఇండియా' బ్లాక్ లీడర్‌ను ఏకాభిప్రాయం ద్వారా ఎన్నుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీతో సహా కూటమికి చెందిన ఏ సీనియర్ నాయకుడైనా నాయకత్వం వహించడం పట్ల తనకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఈ నేపథ్యంలో 'ఇండియా' బ్లాక్ కూటమికి కాంగ్రెస్ నాయకత్వంపై పలు ప్రాంతీయ పార్టీలు అసంతృప్తి వ్యక్తం చేశాయి. కూటమిని లీడ్ చేసేందుకు కొత్త సారథి కావాలని ఆశిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో తేజస్వీ యాదవ్ మీడియాతో మాట్లాడారు. 'కూటమికి మమతా బెనర్జీ నాయకత్వం వహించడంలో మాకు ఎలాంటి సమస్య లేదు. కానీ బీజేపీ వ్యతిరేక కూటమిలో చాలా మంది సీనియర్ రాజకీయ నాయకులున్నారన్నది గుర్తించుకోవాలి. కూటమి నేతను ఎన్నుకోవడంపై కలిసి కూర్చుని సమిష్టి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. అయితే అన్ని పార్టీల ఏకాభిప్రాయం ద్వారానే ఇది జరుగుతుంది' అని అన్నారు.మరోవైపు 'ఇండియా' కూటమికి నేతృత్వం వహించడంపై టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఆసక్తి చూపారు. బెంగాల్ సీఎం పదవిని నిర్వహిస్తూనే 'ఇండియా' బ్లాక్ బాధ్యతలను కూడా చేపట్టగలనని అన్నారు. ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్ కూడా దీనికి మద్దతిచ్చారు. మమతా బెనర్జీ సమర్థురాలని, 'ఇండియా' బ్లాక్‌కు నేతృత్వం వహించే హక్కు ఆమెకు ఉందని అన్నారు.

## కారులో చెలరేగిన మంటలు.. నడిరోడ్డుపై బుగ్గి బుగ్గి..



**న్యూఢిల్లీ-నవభూమి:** ఈ మధ్య కాలంలో రోడ్లపై పరుగులు పెడుతుండగానే వాహనాల్లో మంటలు చెలరేగుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. బస్సులు, కార్లు, బైకులు అన్న తేడా లేకుండా అన్ని రకాల వాహనాలు ఇలాంటి అగ్ని ప్రమాదాల్లో చిక్కుకున్నాయి. కొన్ని ఘటనల్లో భారీగా ప్రాణ నష్టం కూడా జరిగింది. మెజారిటీ ఘటనల్లో మాత్రం ప్రాణ నష్టం తప్పింది. తాజాగా అలాంటిదే మరో ఘటన చోటుచేసుకుంది.రోడ్డుపై రయ్యిమని దూసుకెళ్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించిన డ్రైవర్ వెంటనే కారును ఆపేసి బయటికి పరుగులు తీశాడు. ఆ తర్వాత మంటలు మరింత చెలరేగడంతో కారు పూర్తిగా కాలి బూడిదైంది. ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. మహారాష్ట్ర రాజధాని ముంబైలోని జోగేశ్వరీ బ్రిడ్జిపై ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెప్పారు.

## ఆప్ రెండో జాబితా విడుదల.. సిసోడియా స్థానం మారింది



**న్యూఢిల్లీ-నవభూమి:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే 11 మందితో తొలి జాబితాను రిలీజ్ చేసిన అధికార ఆప్.. తాజాగా 20 మంది అభ్యర్థులతో రెండో జాబితాను కూడా విడుదల చేసింది.ఇక ఈ లిస్ట్‌లో మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా పేరు ఉంది. ఆయన ఈసారి పట్పర్‌గంజ్ అసెంబ్లీ స్థానం నుంచి కాకుండా.. జంగ్‌పురానుంచి బరిలోకి దిగనున్నారు. ఇక ఇటీవలే ఆప్‌లో చేరిన ఉపాధ్యాయుడు అవధ్ ఓజాకు పట్పర్‌గంజ్ స్థానాన్ని కేటాయించారు. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలు ఉన్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 70 స్థానాల్లో 62 స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే.

## పోలీస్ శాఖలో కష్టపడే వారికి మంచి గుర్తింపు..



**కోల్‌సిటీ-నవభూమి:** పోలీస్‌శాఖలో కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు వస్తుందని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. రామగుండం కమిషనరేట్‌లో పనిచేస్తున్న 13మంది ఏఎస్ఐలకు ఎస్ఐగా పదోన్నతి లభించడంతో వారికి గురువారం కమిషనరేట్ కార్యాలయంలో పదోన్నతి ర్యాం కు చిహ్నాన్ని అలంకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు మరింత బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణయుతంగా నిర్వహిస్తూ ప్రజల్లో పోలీస్‌శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచేలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(అడ్మిన్) రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఏఆర్ ఏసీపీ సుందర్‌రావు, ప్రతాప్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బొర్లకుంట పోచలింగం పాల్గొన్నారు.

# ప్రచారంపై ఎన్నికల కమిషన్ అన్ని పార్టీలకు అడ్వైజరీ జారీ చేసింది.



**న్యూఢిల్లీ- నవభూమి:**ప్రపంచ వ్యాప్తంగా ఏఐ రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతోంది. ఆ రంగం.. ఈ రంగం అని తేడా లేకుండా.. అన్ని రంగాల్లోనూ ఏఐ విస్తరిస్తోంది. మనుషులతో పనిలేకుండా.. మనుషులు చేసే అన్ని పనులను ఏఐ చేస్తోంది. తాజాగా.. ఎన్నికల ప్రచారంలో ఏఐ సత్తాచాటనుంది. ఎన్నికల్లో ఇప్పటికే ఏఐ టెక్నాలజీని వాడుతున్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రచారంపై ఎన్నికల కమిషన్ అన్ని పార్టీలకు అడ్వైజరీ జారీ చేసింది. ఎన్నికల ప్రచారంలో ఏఐని వాడుతున్న పార్టీలు.. వారు సృష్టించే కంటెంట్ పారదర్శకంగా ఉండాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. అలాగే.. అభ్యర్థులు వాటిపై జవాబుదారీతనంతో వ్యవహరించాలంది. ఏఐ టెక్నాలజీతో క్రియేట్ చేసిన ఆడియో, వీడియోలు, చిత్రాలపై ఏఐ జనరేటెడ్, సింథటిక్ కంటెంట్ వంటి సంకేతాలను లేబుల్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రచార ప్రకటనలను వ్యాప్తి చేసే సమయంలోనూ సింథటిక్ కంటెంట్ వినియోగించినా దానికి డిస్‌క్లయిమర్స్ ఉండాల్సిందేనని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఎన్నికల సందర్భంలో బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకు కీలక నిర్ణయం తీసుకున్న ఈసీ కొత్త నిబంధనలతో అడ్వయిజరీ జారీ చేసింది. అయితే కొన్ని పార్టీలు సృష్టించే తప్పుడు కంటెంట్ ఓటర్ల అభిప్రాయాలను మార్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన ఈసీ ఈ అడ్వయిజరీని జారీ చేసింది.నకిలీ కంటెంట్ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఈసీ ఎదుట పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. దానివల్ల కలిగే నష్టాల గురించి ఇటీవల ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సైతం హెచ్చరించారు. నకిలీ కంటెంట్, తప్పుడు సమాచారం ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని కూడా దెబ్బతీసే అవకాశం ఉందన్నారు. అందుకే ఈ మేరకు ఈ కొత్ అడ్వయిజరీని జారీ చేసింది.

## పదిహేనేళ్ల బాబు - పవన్ పొత్తుకు

# పదిలమైన జాగ్రత్తలు.. !



**న్యూఢిల్లీ- నవభూమి:**కలిసి కట్టుగా.. మరో పదిహేనేళ్లు ఉండాలని భావిస్తున్నాం!- ఇదీ.. గత రెండు రోజుల నుంచి డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు. వాస్తవానికి ఆయన గతంలోనూ ఇవే వ్యాఖ్యలు చేశారు. అయితే.. ఇప్పుడు మరింత గట్టిగా తన వాదనను వినిపిస్తున్నారు. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో అనూహ్యమైన పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత.. కూటమి పార్టీల మధ్య వివాదాలు విభేదాలు పొడచూపిన విషయం తెలిసిందే.

అనంతపురంలో బీజేపీ వర్సెస్ టీడీపీ, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో టీడీపీ వర్సెస్ జనసేన.. ఇలా పలు జిల్లాల్లో పరిస్థితి రాజకీయంగా ఉద్రిక్తతలకు దారితీసింది. ఏకంగా టీడీపీకి చెందిన కీలక నాయకుడిపైనే ఓ పార్టీ నాయకులు దాడికి యత్నించారు. ఇలాంటి అనేక సందర్భాల్లో కూడా.. పవన్ కల్యాణ్.. తన పొత్తు విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉన్నారు. నిజానికి ఈ ఆరు మాసాల్లో అనేక ఇబ్బందులు వచ్చాయి.ఆయా సమయాల్లో పొత్తుపై నీలి నీడలుకమ్ముకున్నాయా? అన్న సందర్భాలు కూడా వచ్చాయి. అయితే.. ఎక్కడా కూడా గాడి తప్పకుండా పొత్తు రథం పదిలంగా ముందుకు సాగింది. ఇక, ఇప్పుడు టీటీడీ రూపం లో మరో పెద్ద విపత్తు వచ్చింది. చైర్మన్, ఈవోలు క్షమాపణలు చెప్పి తీరాల్సిందేనని పవన్ కల్యాణ్ పట్టు బడుతున్నారు. దీనికి చైర్మన్ కొంత మేరకు దిగి వచ్చి ఓకే చెప్పినప్పటికీ ఈవో మాత్రం స్పందించలేదు. ఈ విషయంపై పవన్ కల్యాణ్‌లో ఆగ్రహం కట్టలు తెగుతోంది. అయితే.. నేరుగా సీఎంకు లేదా.. పాలక మండలికి మాత్రమే ఈవో జవాబు దారీ కావడంతో ఆయనపై ఎలాంటి వ్యాఖ్యలు నేరుగా చేసేఅ వకాశం లేదు.మొత్తంగా చూస్తే.. ఈ ఏడు మాసాల్లోనే.. పొత్తు విషయం పై అనేక కుదుపులు వచ్చాయి. కానీ, పదిహేనేళ్లు ఉండాలని పవనేకోరుకుంటున్నారు. ఇలా ఉండాలం టే.. %-%స్వపక్షంలో విపక్షం%-%అన్నట్టుగా వ్యవహరించడం తగ్గించుకోవాల్సి ఉంటుంది. అదేసమయంలో సంయమనం పాటించాలి. ఈ రెండు లేకపోతే.. ఆశించిన ఫలితం దక్కుతుందా? అనేది చూడాలి.

# హిమాచల్‌ప్రదేశ్‌లో భారీగా హిమపాతం.. మైనస్ డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రతలు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఉత్తరాదిని మంచు దుప్పటి కప్పేసింది జమ్మూకశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో విపరీతంగా మంచు పడుతోంది. హిమాచల్ ప్రదేశ్‌లోని సిమ్లా కుఫ్రి, స్పితి, ఖరపత్తర్, మనాలీ సహా పలు ప్రాంతాల్లో ఈ సీజన్‌లో మొదటిసారి మంచు పడింది. దీంతో ఆయా ప్రాంతాలు కనుచూపు మేర శ్వేత వర్ణాన్ని సంతరించుకున్నాయి. రహదారులు, ఇళ్లు, భవనాలు, చెట్లు, వాహనాలు, ఎత్తైన కొండలపై పడుతున్న మంచు దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు మంచు వర్షాన్ని ఆస్వాదిస్తున్నారు.మరోవైపు మంచు కారణంగా ఉష్ణోగ్రలు క్షీణించాయి. రాష్ట్ర వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. టాబో నగరంలో ఉష్ణోగ్రతలు ఏకంగా మైనస్ 13 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. కుకుమ్‌సేరిలో మైనస్ 6.9 డిగ్రీల సెల్సియస్, కల్పలో మైనస్ 3.3 డిగ్రీల సెల్సియస్, రెకాంగ్ పియోలో మైనస్ 1 డిగ్రీల సెల్సియస్, నార్కండలో మైనస్ 0.8 డిగ్రీల సెల్సియస్‌తో అత్యంత శీతల పరిస్థితులు నెలకొన్నాయి.

## ముడుపులు ముడితేనే పనులు.. దేశంలో పెచ్చరిల్లిన అవినీతి!



**న్యూఢిల్లీ-నవభూమి:**గడచిన ఏడాది కాలంలో తాము ముడుపులు చెల్లించినట్లు దాదాపు 66 శాతం వ్యాపార సంస్థలు అంగీకరించినట్లు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ లోకల్ సర్కిల్స్ ఆదివారం ఒక నివేదికలో తెలిపింది. 159 జిల్లాల వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో 18,000 స్పందనలు వచ్చినట్లు పేర్కొంది. తాము బలవంతంగా ముడుపులు చెల్లించినట్లు 54 శాతం సంస్థలు తెలియచేయగా, తమ పని వేగవంతం అయ్యేందుకు తామే స్వచ్ఛందంగా ముడుపులు చెల్లించినట్లు 46 శాతం సంస్థలు వెల్లడించినట్లు నివేదిక తెలిపింది. ప్రభుత్వ శాఖల నుంచి పర్మిట్లు, అనుమతులు, లైసెన్సుల ప్రతులు, ఆస్తులకు సంబంధించిన ఏ వ్యవహారాలకైనా ముడుపులు చెల్లించడం ఆనవాయితీగా మారిందని అనేక వ్యాపార సంస్థలు భావిస్తున్నాయి.

అనేక కార్యాలయాలలో కంప్యూటరీకరణ జరిగినప్పటికీ సీసీటీవీలకు దూరంగా రహస్యంగా వ్యాపార సంస్థల నుంచి ముడుపులు పుచ్చుకోవడం కొనసాగుతూనే ఉందని నివేదిక పేర్కొన్నది. మార్కెటింగ్ రంగంలో ఈ-ప్రొక్యూర్‌మెంట్ వంటి కొత్త విధానాలు అవినీతిని తగ్గించడానికి సరైన అడుగులే అయినప్పటికీ సరఫరాదారుగా అర్హత సాధించడం, టెండర్ ప్రక్రియలో అక్రమాలు, కంప్లీషన్ సర్టిఫికెట్లు, ప్రభుత్వం నుంచి చెల్లింపులు వంటి విషయాలలో అవినీతి అంతం కాలేదని తెలిపింది. ఈ ఏడాది మే 22 నుంచి నవంబర్ 30 మధ్య ఈ సర్వే జరిగింది.

న్యాయ, తూనికలు, ఆహార, ఔషధ, ఆరోగ్య తదితర శాఖలకు చెందిన అధికారులకు ఈ ముడుపులలో 75 శాతం వెళ్లినట్లు సర్వేలో తేలింది. జీఎస్‌టీ, కాలుష్య నియంత్రణ, మున్సిపల్ కార్పొరేషన్, విద్యుత్తు శాఖ అధికారులకు సైతం ముడుపులు చెల్లించినట్లు అనేక వ్యాపార సంస్థలు తెలియచేశాయి.

66 శాతం- గడచిన 12 నెలల్లో వివిధ ప్రభుత్వ శాఖలకు ముడుపులు ముట్టచెప్పినట్లు తెలిపిన వ్యాపార సంస్థలు

54 శాతం- బలవంతంగా ముడుపులు చెల్లించాల్సి వచ్చిందని చెప్పిన సంస్థలు

46 శాతం- పని త్వరగా పూర్తయ్యేందుకు స్వచ్ఛందంగా ముడుపులు ఇచ్చినట్టు తెలిపిన సంస్థలు

19 శాతం- లంచం చెల్లించాల్సిన అవసరం రాలేదని చెప్పిన సంస్థలు

16 శాతం- ముడుపులు చెల్లించకుండానే తమ పని పూర్తి చేసుకున్నామని తెలిపిన సంస్థలు

## సైఫ్ అలీఖాన్‌పై కత్తి దాడి.. వెలుగులోకి సంచలన విషయాలు..



**న్యూఢిల్లీ- నవభూమి:**బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడి సంచలనంగా మారింది. నేడు తెల్లవారుజామున ముంబైలోని తన ఇంటి వద్ద ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. సైఫ్ అలీఖాన్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అసలు సైఫ్ అలీఖాన్ ఇంట్లో ఏం జరిగింది? వైద్యులు ఏమంటున్నారు? సైఫ్, కరీనా బృందాలు ఘటనపై ఏం చెబుతున్నాయి? అనే విషయాలను తెలుసుకుందాం..

**జనవరి 16న సైఫ్ ఇంట్లో ఏం జరిగింది:**

సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని తన ఇంట్లో 11వ అంతస్తులో నిద్రిస్తుండగా అనుమానాస్పద శబ్దాలు రావడంతో అతనికి మేలుకువ వచ్చింది.

ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనానికి యత్నించగా సైఫ్ అతడిని పట్టుకోబోయాడు.. అయితే, ఆ దుండగుడు సైఫ్ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది.

ఈ ఘటన గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో జరిగింది.

సైఫ్ నుండి తప్పించుకునేందుకు ఆ ఆగంతకుడు సైఫ్‌పై ఆరుసార్లు కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు.

ఈ దాడిలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కేకలు విన్న కుటుంబసభ్యులు వెంటనే అప్రమత్తమై హుటాహుటినా అతడిని ఆసుపత్రికి తరలించారు.

ఘటనపై బాంద్రా పోలీసులకు తెల్లవారుజామున 3 గంటలకు ఫిర్యాదు చేశారు.

**లీలావతి హాస్పిటల్ ఏం చెప్పింది?**

సైఫ్ అలీఖాన్‌ను బాంద్రా ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచారని, తెల్లవారుజామున 3.30 గంటలకు ఆయనను ఆసుపత్రికి తీసుకువచ్చారని లీలావతి హాస్పిటల్ సిఓఓ డాక్టర్ నీరాజ్ తెలిపారు.

సైఫ్ అలీఖాన్ ఆరు కత్తిపోట్లతో తీవ్రంగా గాయపడ్డారని..వాటిలో ఒకటి వెన్నెముకకు ప్రమాదకరంగా ఉందని తెలిపారు.

న్యూరోసర్జన్ డాక్టర్ నితిన్ డాంగే, కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ లీనా జైన్, అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ నిషా గాంధీ నేతృత్వంలోని వైద్యుల బృందం సైఫ్ అలీఖాన్‌కు 2.5 గంటల పాటు న్యూరో సర్జరీ చేసింది.

సైఫ్ ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఆసుపత్రి సిబ్బంది ధృవీకరించారు.

నటుడు ప్రస్తుతం కోలుకుంటున్నారని, వైద్యులు అతని పురోగతిని పర్యవేక్షిస్తున్నారని సైఫ్ అలీ ఖాన్ బృందం ప్రకటన చేసింది.

పోలీసులు ఏం చెప్పారు?

బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఆగంతకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి గుర్తు తెలియని వ్యక్తి ప్రవేశించాడని, దాడి జరిగిన సమయంలో కొందరు నటుడి కుటుంబ సభ్యులు కూడా ఇంట్లో ఉన్నారని పోలీసు అధికారి తెలిపారు.

సైఫ్ అలీఖాన్ ఇంట్లో పనిచేస్తున్న ముగ్గురు అటెండర్లను పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు కేసు దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు.

నిందితుడి కోసం క్రైమ్ బ్రాంచ్ 7 బృందాలను ఏర్పాటు చేసింది.

క్లూల కోసం ఓ బృందం సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తోంది.

ముంబైలోని వివిధ ప్రాంతాలకు మూడు బృందాలు బయలుదేరాయి.

నిందితుడి కోసం ముంబై నుంచి ఓ బృందం వెతుకుతుంది.

గురువారం ఉదయం బాంద్రా (పశ్చిమ)లోని సైఫ్ ఇంటి బయట స్నిఫర్ డాగ్స్ కనిపించాయి.

ముంబై పోలీసులు ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

సైఫ్, కరీనా బృందాలు ఏం చెబుతున్నాయంటే..

సైఫ్ అలీఖాన్ బృందం ఓ ప్రకటనలో "మిస్టర్ సైఫ్ అలీఖాన్ నివాసంలో ఓ దుండగుడు చోరీకి ప్రయత్నించాడు. ఈ ఘటనలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం అతను ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మీడియా, అభిమానులు సమయమనం పాటించాలి" అని తెలిపారు. మిగిలిన కుటుంబ సభ్యులు క్షేమంగా ఉన్నారని కరీనా కపూర్ బృందం ధృవీకరించింది. ఆ ప్రకటనలో ఇలా ఉంది, "నిన్న రాత్రి సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ ఖాన్ నివాసంలో ఓ వ్యక్తి చోరీకి ప్రయత్నించాడు. ఈ ఘటనలో సైఫ్ కు గాయాలు అయ్యాయి, అతను ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు" అని వెల్లడించారు. గురువారం మధ్యాహ్నం, సైఫ్ అలీ ఖాన్ బృందం అధికారిక ప్రకటనలో సైఫ్ అలీ ఖాన్ ప్రమాదం నుండి బయటపడ్డారని.. అతను ప్రస్తుతం కోలుకుంటున్నారని.. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారని, ఆయన అభిమానుల ప్రార్థనలు ఫలించాయని, ఆపరేషన్ చేసిన వైద్య బృందానికి ధన్యవాదాలని తెలిపారు.

## జబ్బులు ప్రబలుతుంటే 'ఈత' కొడతారా?.. కర్ణాటక ఆరోగ్య మంత్రిపై విమర్శలు



బెంగళూరు- నవభూమి: కర్ణాటక వైద్యారోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండూరావు ఓ స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొడుతున్న వీడియోపై బీజేపీ విమర్శలు చేసింది. 'నగరాల్లోని నీటి కుంటలు అపరిశుభ్రతతో నిండిపోయి డెంగీ, మలేరియా వంటి జబ్బులు ప్రబలుతుంటే పేదల పక్షపాత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం స్వచ్ఛమైన ఈత కొలనులో తేలియాడుతున్నది' అని విమర్శిస్తూ బీజేపీ 'ఎక్స్'లో పేర్కొన్నది. మంత్రి దినేశ్ గుండూరావును రోమన్ చక్రవర్తి నీరోతో పోలుస్తూ 'నీరో రావు' అని విమర్శించింది.దీంతో బీజేపీ విమర్శలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. స్విమ్మింగ్ తనకు వ్యాయామమని పేర్కొంటూ బీజేపీ నేతలను కూడా ఈత కొట్టమని సూచించారు.'ఈత వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు మెదడు కూడా చురుగ్గా పని చేస్తుంది. అబద్ధాలను ఆశ్రయించడం, దృష్టి మళ్లించే వ్యూహాలు సృష్టించడమే కాకుండా వేరే విషయాలపై దృష్టి పెట్టడానికి మీకు ఉపయోగపడుతుంది' అంటూ బీజేపీ నేతలను ఉద్దేశించి పేర్కొన్నారు.



## భారత్-జర్మనీ హరిత భాగస్వామ్యం

జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ ఈ నెల 25, 26, 27 తేదీలలో భారత్‌లో పర్యటించిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమై ద్వైపాక్షిక సంబంధాలను సమగ్రంగా పెంపొందించుకునే లక్ష్యంతో విస్తృత చర్చలు జరిపారు. ఆసియా-పసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్ 2024 సదస్సును ఇరువురూ సంయుక్తంగా ప్రారంభించారు. 7వ ఇండో-జర్మన్ కన్సల్టేషన్స్‌ను ఆరంభించారు. ఛాన్సలర్ ఓలాఫ్ షోల్జ్ నాయకత్వంలో జర్మన్ కేబినెట్ ఈ నెల 16న సమున్నత ఆశయాలు, లక్ష్యాలతో కూడిన 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహాన్ని ఆమోదించింది. ఇది భారత్-జర్మనీ సంబంధాలలో గుణాత్మక మార్పులకు దోహదం చేయగలదనే ఆశాభావం ఇరు దేశాలలోనూ వ్యక్తమవుతోంది. భారత్-జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఈ ఏడాదితో 25 సంవత్సరాలు పూర్తవుతాయని, రాబోయే 25 ఏళ్లలో ఈ భాగస్వామ్యం మరిన్ని శిఖరాలను అధిరోహించి, మరింత ఔన్నత్యాన్ని సంతరించుకోగలదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రెండు శక్తిమంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థలు, అగ్రగామి ఆర్థిక వ్యవస్థలు ప్రపంచ శ్రేయస్సుకు పరస్పరం ఎలా సహకరించుకోగలవో 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహ ప్రణాళిక విశదం చేస్తుందని ఆయన అన్నారు. ధరిత్రి జీవ వైవిధ్యాన్ని, వాతావరణాన్ని సంరక్షించడంలోను ఐక్యరాజ్యసమితి 2020 ఎజెండా నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాల పరిపూర్తిలోను భారత్ ఒక కీలక పాత్ర నిర్వహించిందని 'ఫోకస్ ఆన్ ఇండియా' వ్యూహ ప్రణాళిక మున్నుడి పేర్కొన్నది. అంతర్జాతీయ న్యాయ నియమాలు, శాసనవిహిత అంతర్జాతీయ వ్యవస్థ తీవ్ర ఒత్తిడికి లోనవుతున్న ప్రాంతంలో భారత్ ఒక స్థిరీకృత శక్తిగా ఉన్నదని ఆ వ్యూహ పత్రం పేర్కొంది. జర్మనీకి భారత్ నిపుణ కార్మికశక్తిని విశేష స్థాయిలో సమకూర్చుతుందని కూడా 'ఫోకస్ ఆన్ ఇండియా' ప్రశంసించింది. భారత్-జర్మనీ వ్యూహాత్మక భాగస్వామ్యంలో, 2022లో ఇరుదేశాలు ఆమోదించిన భారత్-జర్మనీ హరిత, సుస్థిరాభివృద్ధి భాగస్వామ్యం ఒక ప్రధాన అంతర్భాగంగా ఉన్నది. ఈ హరిత భాగస్వామ్యంలో భాగంగా భారత్‌లో ఇంధన పరివర్తనకు గాను జర్మనీకి చెందిన కెఎఫ్‌డబ్ల్యు బ్యాంక్ 100 కోట్ల యూరోల ఆర్థిక సహాయాన్ని అందించింది. ఫోటోవోల్టాయిక్ సిస్టమ్స్, పవర్ లైన్స్, ఓపెన్ స్పేస్ ఫెసిలిటీస్‌ను అభివృద్ధిపరిచేందుకు ఈ నిధులను మదుపు చేశారు. ఈ హరిత భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే లక్ష్యంతో ఇటీవల గుజరాత్‌లోని గాంధీనగర్‌లో 'రి%-%ఇన్వెస్ట్' పునరుద్ధరణీయ ఇంధన మదుపుదారుల సమావేశం నొకదాన్ని నిర్వహించారు. జర్మనీతో సహా పలుదేశాల ఉన్నత స్థాయి రాజకీయ, పారిశ్రామిక ప్రతినిధులు ఆ సదస్సులో పాల్గొన్నారు. 'భారత్ ఒక అభివృద్ధి చెందుతున్న దేశమే అయినప్పటికీ తొమ్మిదేళ్ల క్రితం పారిస్ వాతావరణ సదస్సు నిర్దేశించిన వాతావరణ పరిరక్షణ లక్ష్యాల పరిపూర్తిలో ముందంజలో ఉందని' ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన ప్రారంభోపన్యాసంలో అన్నారు. హరిత పరివర్తనను ఒక ప్రజా ఉద్యమంగా భారత్ పరిగణిస్తుందని అంటూ పిఎమ్ సూర్యఘర్ మఫ్త్ బిజిలి యోజనతో భారత్‌లో ప్రతి గృహమూ ఒక విద్యుత్ ఉత్పత్తిదారుగా రూపొందనున్నదని నరేంద్ర మోదీ అన్నారు. 'ఇంధన పరివర్తన లక్ష్యాలను భారత్ సాధించగలిగితే అంతిమంగా సమస్త ప్రపంచమూ లబ్ధి పొందుతుందని జర్మన్ ప్రభుత్వ ఆర్థిక సహకార మంత్రి స్వెన్జ షుల్జె అన్నారు. 140 కోట్ల మందికి పైగా ఉన్న భారతీయులు తమ విద్యుత్ అవసరాలను పవన, సౌరశక్తి నుంచి సమకూర్చుకోగలిగినప్పుడే వాతావరణ మార్పు సంక్షోభం నిలిచిపోగలదని జర్మన్ మంత్రి అన్నారు.

భారత్-జర్మనీ హరిత భాగస్వామ్యంలో భాగంగా వాతావరణ మార్పు సంబంధిత అంశాలపై రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక పాలనా సంస్థలు, మరీ ముఖ్యంగా పౌర సమాజ సంస్థలతో ప్రభావశీల, పారదర్శక చర్చలు జరపవలసిన అవసరమున్నది. శిలాజ ఇంధనాల వినియోగం వల్ల వాతావరణ సంక్షోభం ఏర్పడుతున్న నేపథ్యంలో ఇంధన వినియోగంలో మౌలిక మార్పులు రావలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆ మార్పులు కర్బన ఉద్గారాలు సాధ్యమైనంత తక్కువ స్థాయిలో ఉండేందుకు తప్పక దోహదం చేయాలి. ఇందుకు అనేక రంగాలలో ముఖ్యంగా ఇంధన ఉత్పత్తి, చలనశీలత, ఆహారోత్పత్తి, చిన్న పరిశ్రమలు, గృహ అవసరాలకు ఇంధన వినియోగం, మరీ ముఖ్యంగా జీవనశైలీ రీతుల్లోను మౌలిక మార్పులు సాధించవలసిన అవసరమున్నది. ఇంధన వ్యవస్థల పరివర్తనలో పౌరులు చొరవతో కీలకపాత్ర వహించడం చాలా ముఖ్యం. పునరుద్ధరణీయ ఇంధన ఉత్పత్తిలో ప్రపంచంలో చైనా ప్రథమ స్థానంలో ఉండగా జర్మనీ ద్వితీయ స్థానంలో ఉన్నది. భారత్ ఈ విషయంలో జర్మనీకి దరిదాపుల్లో ఉన్నది. అయితే జర్మన్ విద్యుత్ వినియోగదారులు ప్రొజ్యూమర్స్ (ఇంధన వినియోగదారులే ఇంధనాన్ని ఉత్పత్తి చేసుకునేవారుగా ఉండడం)గా పరిణమించడం అంతకంతకూ అధికమవుతోంది. అంతే కాదు సమష్టిగా ఇంధనాన్ని ఉత్పత్తి చేసుకునే కార్యకలాపాలలో భాగస్వాములు అవుతున్నారు. జర్మనీలో ఇప్పుడు 847 ఇంధన సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో 2,20,000 మంది పౌరులు భాగస్వాములుగా ఉన్నారు. ఈ ఇంధన సహకార సంఘాలలో 80 శాతానికి పైగా ఫోటో వొల్టాయిక్ వ్యవస్థలను నిర్వహిస్తున్నారు

# సంక్రాంతి వచ్చినా కొడుకు రాలే!



సంక్రాంతి అంటే పండుగే కాదు. తెలుగు వారికి ఒక సంప్రదాయం. సుదూర ప్రాంతాల నుంచి సొంత ఇంటికి తరలి పోయి, కుటుంబం అంతా కలిసే ఒక గొప్ప వేడుక. ప్రయాణం ఎంత ఇబ్బందిగా ఉన్నా, ఖర్చు ఎంత ఎక్కువ అయినా ఇంటికి వెళ్ళడం మాత్రం మానరు. ఇంట్లో వాళ్ళని కలుసుకున్నప్పుడు కలిగే ఆనందం ముందు అవి తక్కువే. చిన్న నాటి స్నేహితులతో కలిసి తిరగడం, కోడి పందేలకు, సినిమాలకు వెళ్ళడం అదో సరదా. మామూలు రోజుల్లో కూడా ఇలా చేస్తాం. కానీ, సంక్రాంతి పండుగకి వస్తే ఏదో కొత్తదనం కనిపిస్తుంది. తెలీని ఆనందం, అనుభూతి కలుగుతాయి. అత్త గారింట్లో కొత్త అల్లుడికి జరిగే మర్యాదలు అయితే వేరే ఎత్తు. పిండి వంటలు, కొత్త బట్టలు, ఖర్చులకి డబ్బులు, మరదళ్ళతో సరసాలు, బామ్మర్దులతో షికార్లు, అబ్బో చాలా చాలా ఉంటాయి. అవన్నీ అనుభవించాక అక్కడే ఉండిపోవాలి అనిపిస్తుంది. సంపాదన కోసమో, బ్రతుకు దెరువు కోసమో ఇల్లు విడిచిన పిల్లలు, సంవత్సరానికో, సంవత్సరాలకో ఇంటికి వస్తారని ఎదురు చూస్తున్న తల్లి కంగారుగా అన్ని ఏర్పాట్లు చేసుకుంటుంది. తండ్రి, ఇంటికి కావలసిన సామాన్లన్ని తెచ్చిస్తాడు. ఉండే నాలుగు రోజులైనా కడుపు నిండా వండి పెట్టాలని, పిల్లలతో, మనుమలు, మనుమరాళ్లతో ఆడుకోవాలని, సరదాగా గడపాలని ఎంత గానో ఎదురు చూస్తారు. ఇంటికి దూరంగా ఉంటున్న పిల్లలకి కూడా ఎపుడు ఇంటికి వెళ్దామా, అమ్మా నాన్నని చూద్దామా అనిపించి సంక్రాంతి రాగానే ఇంటికి బయలుదేరుతారు. అమ్మమ్మ ఇంటికో, నాన్నమ్మ ఇంటికో సంక్రాంతికి చేసే ప్రయాణాలు చిన్న పిల్లలకు మధుర స్మృతులను మిగులుస్తాయి. రెక్కలొచ్చి ఎగిరిపోయిన పక్షి, కాలికి సత్తువ వచ్చి వదిలిపోయిన జంతువు తిరిగి కన్న వాళ్ళ దగ్గరకి వెళ్ళవు. మనిషికి మాత్రం అలా కాదు. మనిషికి ఉండే జ్ఞానం, బుద్ధి, ప్రేమ, బాధ్యత మానవేతర జంతువుల నుంచి మనిషిని వేరు చేస్తాయి. ఇదంతా తల్లికి తండ్రి, తండ్రికి తల్లి తోడు ఉన్నంత వరకే. ఏ ఒక్కరు ఇంకొకరికి దూరం అయినా, మిగిలిన ఒక్కరు పిల్లలకి భారం అవుతారు. అపుడు తల్లి గుర్తుండదు, ఇల్లూ గుర్తుండదు. పిల్లల మల, మూత్రాలను వొంటి మీద వెళ్ళినా, పక్కలో వెళ్ళినా, ఏ ఒక్కరోజు తల్లి తండ్రులు అసహ్యించుకోకుండా శుభ్రపరుస్తారు. కన్న ప్రేమ అటువంటిది. వాళ్లు తినడం మానేసి పిల్లలకు పెడతారు. పిల్లల జీవితం బావుండాలని వాళ్ల జీవితాలు త్యాగం చేసి, తినో తినకో, కష్ట పడి సంపాదించి ఇస్తే, తలా కొంత పంచుకుని,



ముసలితనంలో వాళ్లని వృద్ధాశ్రమంలో వదిలేయడం చాలా హేయమైన పని. అంత నిర్దయ, బాధ్యతా రాహిత్యం ఈ రోజుల్లో మనిషికి సహజంగానే వస్తున్నాయి. ఇంట్లో మూత్రం పోశారని ఒకరు, చాదస్తం ఉందని ఒకరు, చూసుకోడానికి సమయం లేదని ఒకరు, ఇంటికి దూరంగా వృద్ధాశ్రమంలో వేస్తున్నారు. ప్రతీ నెల వస్తా అని చెప్పి పోయిన మనిషి సంవత్సరాలు గడిచిపోయినా రాక పోయే సరికి, మానసిక వేదనతో పిచ్చి వాళ్ళు అయిపోతున్నారు. అప్పటి వరకు ఏడ్చిన వాళ్ళు, ప్రశాంతంగా నవ్వడం మొదలు పెడుతున్నారు. ఆ నవ్వుకి అర్థం, పరమార్థం ఉండవు. ఉన్నా వాళ్ళకి తెలియవు. ప్రాణం లేని వస్తువుల మీద ఉన్న ప్రేమ, ప్రాణం ఉన్న తల్లి తండ్రుల మీద ఉండక పోవడం, మనిషి మానవత్వం కనుమరుగు అవుతుంది అనే దానికి అద్దం పడుతుంది. డబ్బు సంపాదన కోసం వెచ్చించే సమయంలో కొంచం కూడా కన్నవాళ్ళ కోసం కేటాయించలేక పోతున్నారు. ఈ రోజు ఒక స్థాయిలో ఉన్నారు అంటే అది తల్లి దండ్రులు ఉండ బట్టే. చెట్టుకో, పుట్టకో పుడితే ఏ బాధ్యతలు ఉండవు. మనిషి నుంచి ప్రాణం పోసుకున్నపుడు, ఆ ప్రాణానికి రుణం తీర్చుకోవాలి. అది తీర్చుకోలేనిది అయినప్పటికీ మానవ ప్రయత్నం చేయాలి.

అయిన వాళ్లు ఎవరైనా వస్తారేమో అని వృద్ధాశ్రమంలో వాళ్ళు చూసే ఎదురు చూపులు చూస్తే, మనిషిగా పుట్టిన ఎవరికైనా వాళ్ళ మనిషిలా వెళ్ళాలి అనిపిస్తుంది. వాళ్ళ ఏడ్పులు చూసినపుడు, వాళ్ళని అక్కడ వదిలేసిన వాళ్ళ మీద కోపం వస్తుంది. వయసులో ఉన్నపుడు గొప్పగా బతకక పోయినా, కుటుంబంతో కలిసి సంతోషంగా బతికి ఉంటారు. ఏ వయసులో అయితే కుటుంబం తోడుగా ఉండాలో అదే వయసులో దూరంగా ఉండటం, ఆ వృద్ధ ప్రాణాలు తట్టుకోలేక పోతున్నాయి. నిద్ర లేవగానే కనిపించే ముఖాలు కనిపించవు, వినిపించే మాటలు వినిపించవు. ఏదో వింత లోకంలో ఉన్నట్టు, అపరిచిత వ్యక్తులతో ఉండటం నరకంలా అనిపిస్తుంది. అయినప్పటికీ, అదే వాళ్ళ శాశ్వత ప్రదేశం కాబట్టి అక్కడే ఉండటానికి అతి కష్టం మీద అలవాటు చేసుకుంటారు. ఇన్ని రోజులు, ఇన్ని సంవత్సరాలు అక్కడకి ఏ కొత్త మనిషి వచ్చినా, తన కుటుంబం వచ్చిందేమో అని ఆరాటంగా ఎదురుచూస్తారు. ప్రతీ రోజు ఎదురు చూసినట్టే, ప్రతీ సంక్రాంతికి చూసారు. అలాగే, ఈ సంక్రాంతికి కూడా చూసారు. ఎవరూ రాలేదు. రారు కూడా. అది వాళ్ళకి తెలియక పోవచ్చు. అక్కడ ఉండే మామూలు మనుషులకు తెలుసు. ఎప్పుడూ ఎవరి కోసం ఎవరూ రాలేదు. ఎంతో మందిని చూసుంటారు. ముసలితనం అంటే బరువు కాదు, బాధ్యత. జన్మ ఎత్తిన ప్రతీ మనిషికి బాధ్యత. వయసు అయిపోయిన తల్లిదండ్రులను దగ్గర పెట్టుకోవడం బాధ్యత. మన బాధ్యత మనం సరిగా తీసుకుంటే, మన పిల్లలు మన దారిలో నడుస్తారు. లేదంటే, మన తల్లిదండ్రులు ఉన్న వృద్ధాశ్రమానికి మనం కూడా వెళ్లాల్సి వస్తుంది. ఆలోచించండి.

**రామ్ సంకుల, రీసెర్చ్ అనలిస్ట్**
**అశ్వారావుపేట, సెల్: 9603939033**

# విమర్శనాత్మక ఆలోచన: విద్యార్థుల విజయానికి కీలకం



విమర్శనాత్మక ఆలోచన విద్యార్థులకు సమాచారాన్ని అర్థం చేసుకోవడంలో, సమస్యలను పరిష్కరించడంలో, తెలివైన నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడే ముఖ్యమైన నైపుణ్యం. ఈ నైపుణ్యాన్ని పెంపొందించడం చాలా అవసరం, ఎందుకంటే మన ప్రపంచం చాలా వేగంగా మారుతోంది, ప్రతి దశలో ఇష్టమైన సమాచారాన్ని అర్థం చేసుకోవడం అవసరం. విద్యార్థులు ప్రశ్నలు అడగడానికి, వారి ఆలోచనలను స్వేచ్ఛగా ప్రశ్నించడానికి ప్రోత్సహించాలి. విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించ డానికి సులభమైన మార్గాలలో ఒకటి ఓపెన్-ఎండ్ ప్రశ్నలు అడగడం. ఇది ఎందుకు జరిగిందని మీరు అనుకుంటు న్నారు?, ఈ సమస్యకు సాధ్యమయ్యే పరిష్కారాలు ఏమిటి? వంటి ప్రశ్నలు విద్యార్థులను విమర్శనాత్మకంగా ఆలోచించడానికి, విభిన్న ఆలోచనలను పరిశీలించడానికి ప్రేరేపిస్తాయి. ఉదాహరణకు, సైన్స్ తరగతిలో, విద్యార్థులు పర్యావరణానుకూల ప్రాజెక్టును సృష్టించడంలో కృషి చేయమని కోరవచ్చు.



ఆరోగ్యకరమైన చర్చకు వేదిక కల్పించడం ద్వారా విద్యార్థులు తమ ఆలోచనలను పంచుకోవడానికి, ఇతరుల అభిప్రాయాలను వినడానికి, తమ అభిప్రాయాలను ఆధారాలతో సమర్థించుకోవడానికి అవకాశాన్ని ఇస్తుంది. తరగతిలో ప్రస్తుత సంఘటనలు లేదా నైతిక సమస్యలపై చర్చలు వారి విమర్శనాత్మక ఆలోచనను పెంచుతాయి, వివిధ కోణాలను అర్థం చేసుకోవడంలో వారికి సహాయపడతాయి.

ప్రయోగాలు, ప్రాజెక్టులు లేదా రోల్-ప్లేయింగ్ దృశ్యాలు వంటి ఆచరణాత్మక విధానాలు విద్యార్థులకు అనుభవపూర్వక జ్ఞానం పొందే అవకాశాన్ని ఇస్తాయి. ఈ కార్యకలాపాలు సైద్ధాంతిక ఆలోచనలను వాస్తవ ప్రక్రియలతో కలపడానికి, విద్యార్థులు ఫలితాలను అంచనా వేసే విధానాన్ని నేర్చుకుంటారు, వారి అవగాహనను పెంపొందించుకునే అవకాశం పొందుతారు. విద్యార్థులను ప్రశ్నలు అడగడానికి, ఆధారాలు వెతకడానికి ప్రోత్సహించడం చాలా ముఖ్యం. వారికి ఎలా?, ఎందుకు?, ఏమైతే? అనే ప్రశ్నలు అడగడం నేర్పితే, వారికి కొత్త విషయాలపై ఉత్సుకత, ఆసక్తి పెరుగుతుంది. ఈ అలవాటు వారికి విషయాన్ని అర్థం చేసుకోవడంలో, ఇంకా లోతుగా ఆలోచించడంలో సహాయపడు తుంది. విద్యార్థులకు కేస్ స్టడీస్, నిజ జీవిత ఉదాహరణలు ఇవ్వడం వలన సమస్యలను విశ్లేషించి, తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచు కుంటారు. చరిత్రలోని సంఘటనలు లేదా వ్యాపార సమస్యలు వారి ఆలోచనా విధానాన్ని మెరుగుపరుస్తాయి. ఆలోచన చేయడం మన ఆలోచనలను శక్తివంతం చేసే ఒక మంచి మార్గం. ఆలోచించడం మన ఆలోచనా శక్తిని మెరుగుపరచ డానికి అత్యంత అవసరం. ఆలోచన అనేది ఆలోచన నైపుణ్యాలను పెంపొం దించడంలో అవసరమైన సాధనంగా ఉంటుంది. విద్యార్థులు తమ అనుభవాలు, తీసుకున్న నిర్ణయాలు, వాటి ఫలితాలను విశ్లేషించి, ఏం సరైనవో, ఎక్కడ తప్పు జరిగినా తెలుసుకుంటారు. నోట్ చేసుకోవడం ద్వారా లేదా గ్రూప్ చర్చలు వారికి ఆలోచనను మరింత స్పష్టంగా చేయడంలో సహాయపడతాయి.

డిజిటల్ పరికరాలు, టూల్స్ సమర్థంగా ఉపయోగిస్తే, అవి ఆలోచన నైపుణ్యాలను పెంచడంలో సహాయపడతాయి. అనుకరణలు, ఆన్‌లైన్ రీసెర్చ్, ఇంటరాక్టివ్ అధ్యయన పద్ధతులు విద్యార్థులకు డేటాను విశ్లేషించడానికి, సమాచారాన్ని అర్థం చేసుకోవడానికి, స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశాలను అందిస్తాయి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ ఆలోచనా విధానాలను వివరించడం ద్వారా విశ్లేషణాత్మక ఆలోచనను ప్రదర్శించాలి. వారు నిర్ణయాలను ఎలా విశ్లేషిస్తారో, సాక్ష్యాలను ఎలా అంచనా వేస్తారో, నిర్ణయాలు ఎలా తీసుకుంటారో చూపించి, విద్యార్థులకు ఈ ముఖ్యమైన నైపుణ్యాలను నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తారు.


సూచనలు అభివృద్ధికి అవసరం. తప్పులను మాత్రమే గుర్తించకుండా, విద్యార్థులను మెరుగుపరచడానికి మార్గనిర్దేశం చేయడం వల్ల వారు తమ తప్పులను గ్రహించి మరింత ఆలోచనాత్మకంగా ఆలోచించేందుకు ప్రేరణ పొందుతారు. విమర్శనాత్మక ఆలోచనను పెంపొందించడం ఒక నిరంతర ప్రక్రియ. దీని కోసం విద్యావేత్తలు, తల్లిదండ్రులు, విద్యార్థులు కృషి చేయాలి. ఆసక్తి, విశ్లేషణ, ఆలోచనలను ప్రోత్సహించే వాతావరణాన్ని సృష్టించడం ద్వారా, విద్యార్థులను సంక్లిష్ట సమస్యలను పరిష్కరించడానికి, వారి చదువులో, వ్యక్తిగత జీవితంలో అభివృద్ధి చెందడానికి కావలసిన నైపుణ్యాలతో సిద్ధం చేయవచ్చు.

విమర్శనాత్మక ఆలోచన విద్యార్థులను పాఠశాలలో విజయవంతమైన వ్యక్తులుగా మాత్రమే కాకుండా, సమాజంలో మంచిగా ఆలోచించగల, జ్ఞానం ఉన్న, బాధ్యతాయుతమైన వ్యక్తులుగా కూడా మారడానికి సహాయపడుతుంది.

**అమీనా కౌసర్. ఎం.ఎ., హెచ్‌పిటి**
**జెడ్‌పిహెచ్‌ఎస్ - ఇనుగుర్తి**
**మహబూబాబాద్.**

## ప్రార్థన

# అంతర్గతంగా ప్రకాశించాలి



మన ప్రాచీన సంప్రదాయాలు, సంస్కృతి ఎంతో జ్ఞానాన్ని, వివేకాన్ని ప్రతిబింబిస్తాయి. దీపావళి పండుగ అనంతరం ప్రారంభమయ్యే కార్తీక మాసమంతా... ప్రజలు తమ ఇళ్లను దీపాలతో అలంకరిస్తారు. అంతర్గతంగా మనలోని చీకటిని తొలగించుకోవడానికి జ్ఞానమనే దీపం కావాలని ఇది సూచిస్తుంది. రావణ వధ అనంతరం శ్రీరాముడు అయోధ్యకు, స్వదేశానికి తిరిగివచ్చినందుకు గుర్తుగా దీపావళి జరుపుకుంటారు. అంతేకాదు, మరొక రాక్షస రాజు నరకాసురుని మరణాన్ని కూడా దీపావళి పండుగ సూచిస్తుంది. అతనితో ముడిపడిన అందమైన కథ ఒక ఒకటి ఉంది.

శ్రీ కృష్ణుని చేతిలో ఓడిపోయి చనిపోబోతుండగా, జీవితాంతమూ తాను చేసిన పాపాలు గుర్తుకువచ్చి నరకాసురునికి పశ్చాత్తాపం కలిగింది. అప్పుడతడు, తాను జీవించినంత కాలమూ అష్టకష్టాలూ అనుభవించిన ప్రజలు, తాను చనిపోతున్నందుకు గుర్తుగా దీపాలు వెలిగించి ఆనందంగా గడపాలని శ్రీకృష్ణుడిని కోరుకున్నాడు. కృష్ణుడు అనుగ్రహించాడు.

ఆ విధంగా శ్రీకృష్ణుని వరం వలన నరక చతుర్దశి పండుగరోజు అయింది. నరకాసురుడు పదహారు వేలమంది స్త్రీలను తన వద్ద బందీలుగా ఉంచుకున్నాడు. అతని మరణానంతరం వారందరికీ దిక్కు తోచక ప్రాణత్యాగానికి నిశ్చయించుకున్నారు. తమ ఇంటిపేరు ఇప్పుడు నరకాసురుడితో ముడిపడి ఉన్నందున, తాము పుట్టినింటికి తిరిగివెళ్లినా ప్రజలు ఆదరించరని, తమపై రాళ్లు రువ్వుతారని, కాబట్టి చనిపోవడమే మేలని వారు రోదించారు. అపుడు శ్రీకృష్ణుడు వారిని ఓదార్చి, 'ఆనాటి నుంచి మిమ్మల్ని నా భార్యలుగా స్వీకరిస్తున్నాను. మీరు నన్ను మీ భర్తగా చెప్పుకోండి. ఆ విధంగా నా ఇంటి పేరు మీకు వస్తుంది. మీరు సురక్షితంగా ఉంటారు' అని చెప్పాడు. అలా నరకాసురుడి రాణులంతా గోపికలుగా మారి శ్రీకృష్ణుని మహిమలను గానం చేస్తూ జీవించారు.

దీపావళి అంటే కేవలం దీపాలు వెలిగించడం మాత్రమే కాదు, దానిలో అంతకు మించిన అర్థం ఉంది. బుద్ధ భగవానుడు చెప్పినట్లుగా, 'మీకు మీరే వెలుగుగా ఉండండి. మనలో ప్రతి ఒక్కరమూ ఒక దీపం మాత్రమే వెలిగిస్తే సరిపోదు. ప్రపంచంలోని చీకటిని ఒక్కరే తొలగించలేరు. ఈ చీకటిని పారద్రోలేందుకు, ప్రతి ఒక్కరూ తమ లోపలి నుంచి ప్రకాశించాలి. తమలోని అంతర్గత కాంతిని ఇతరులతో పంచుకోవాలి. మీరే ప్రకాశం, వెలుగు అని గుర్తించడమే దీపావళి యొక్క సారాంశం. అందుకే బుద్ధుడు సంఘాన్ని సృజించాడు. దాని ద్వారా అనేక మనస్సులు జ్ఞానంతో వెలిగిపోతాయి. ఎక్కువమంది ప్రజలు జ్ఞానంలోకి మేల్కొన్నప్పుడు, మనం సంతోషకరమైన, దివ్యమైన సమాజాన్ని సృష్టించగలుగుతాము. దాని కోసం మనం ప్రపంచంలోని నలుమూలలకూ జ్ఞానాన్ని వ్యాపింపజేయాలి. జీవితంలో మనం వివిధ రకాల వ్యక్తులతో సంభాషిస్తాము. కొందరితో మనం కలిసిపోతాం, మరికొందరితో కలవము. కొందరు మీకు వ్యతిరేకంగా మారవచ్చు. లేదా మీరే వారికి వ్యతిరేకంగా మారవచ్చు. ఏదేమైనా, చివరికి మీరు వారిని ఇష్టపడకపోవచ్చు. ఈ విధంగా మనస్సు రాగద్వేషాలలో చిక్కుకుపోతుంది. అందుకే ఈనాటికీ చాలా గ్రామాల్లో, అందరికీ, బద్ధ శత్రువులకు కూడా ఈ రోజున మిఠాయిలు పంచే సంప్రదాయం ఉండటం మీరు చూడవచ్చు. కాబట్టి మీరు ఎవరినైనా మీ శత్రువుగా, లేదా మీకు నచ్చని వ్యక్తి అని భావిస్తే, వారితో మీరు మిఠాయిలు పంచుకున్నప్పుడు, మీరు వారిని కలిసినప్పుడు, ఆ చేదు భావన కరిగిపోతుంది. హృదయం మృదువుగా మారుతుంది. మనస్సు... ప్రేమ, సానుకూలత, వేడుకలతో నిండిపోతుంది. దీపావళి అంటే మనకు గతంలో ఇతరులపై కలిగిన బాధను, కోపాన్ని, ద్వేషాన్ని సమష్టిగా విడిచిపెట్టి, చీకటి నుంచి వెలుగులోకి వెళ్లడం.

జ్ఞానంలో లేని వారికి సంవత్సరానికి ఒక్కరోజే దీపావళి. కానీ జ్ఞానులకు ప్రతి క్షణమూ, ప్రతి రోజూ దీపావళి. ఏ వేడుకైనా సేవా స్ఫూర్తి లేకుంటే అసంపూర్ణంగా ఉంటుంది. భగవంతుడి నుంచి మనకు లభించిన వాటన్నిటినీ ఇతరులతో పంచుకోవాలి. అదే నిజమైన వేడుక. వేడుక అంటే అన్ని భేదాలను తొలగించుకుని, ఆత్మానందంలో మునిగి తేలడం. ఈ జ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకుని, మానవాళికి సేవ చేయడానికి సంకల్పాన్ని తీసుకుంటూ ఈ దీపావళిని జరుపుకోండి. మీ హృదయంలో ప్రేమ దీపాన్ని, మీ ఇంటిలో సమృద్ధి అనే దీపాన్ని, ఇతరులకు సేవ చేసేందుకు కరుణ అనే దీపాన్ని, అజ్ఞానపు చీకటిని పారద్రోలడానికి జ్ఞాన దీపాన్ని వెలిగించండి.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5 | హైదరాబాద్
శుక్రవారం
17 । జనవరి । 2025

## డైపర్లు వాడుతున్నారా?



శిశు సంరక్షణ చాలా బాధ్యతతో కూడుకున్న అంశం. బిడ్డ ఏడుపును బట్టి ఆకలితో ఏడుస్తున్నదా, కడుపు నొప్పితో బాధపడుతున్నదా అంచనా వేయగలగాలి. పిల్లవాడి ముఖంలో హావభావాలను బట్టి వెల్లింది ఒకటికా, రెంటికా అని గుర్తించగలగాలి. కానీ, డైపర్లు వచ్చాక పిల్లల కాలకృత్యాల గురించి తల్లిదండ్రులకు పట్టింపు లేకుండా పోయింది. నాలుగైదు గంటలకు ఒకసారి డైపర్ మార్చేసి చేతులు కడిగేసుకుంటున్నారు చాలామంది. కానీ, డైపర్ల వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే.. అభం శుభం ఎరుగని చిన్నారులను కష్టపెట్టినట్టే అవుతుంది.

ఒకప్పుడు పిల్లలకు కాటన్ వస్త్రంతో తయారు చేసిన గోచీలను డైపర్లుగా వాడేవారు. శిశువులు మలమూత్ర విసర్జన చేసినప్పుడు వాటిని మార్చడం కష్టమే! ఆ సమస్యను అధిగమించడానికే డైపర్లు రంగప్రవేశం చేశాయి. ఇంకేం.. కర్ణుడికి సహజ కవచంలా పిల్లలకు డైపర్లు అతికించేస్తున్నారు తల్లిదండ్రులు. శిశువు పుట్టినప్పటి నుంచి నాలుగైదేండ్లు వచ్చే వరకు డైపర్లు వాడుతూ, తమ పనిని తగ్గించుకుంటున్నారు. అయితే వీటి వాడకం, నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే పిల్లలకు సమస్యలు తప్పవంటున్నారు శిశు వైద్య నిపుణులు. యథేచ్ఛగా డైపర్లను వాడుతూ పోతే.. పిల్లలకు చర్మ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# వీరనాయికా జయహో!



తొడగొట్టిన కట్టబొమ్మన్.. విల్లంబులు ఎక్కుపెట్టిన అల్లూరి..మీసం మెలేసిన భగత్‌సింగ్.. ఇలా.. వందేమాతరం అన్న మొన్నటి తరంలో మేరునగ మగధీరులు ఎందరో! స్వాతంత్ర్యోద్యమ చరిత్రను పరికిస్తే..నడుం బిగించి.. పగవాడికి మగవాడి కన్నా ప్రమాదకరం అని నిరూపించిన వీరనాయికలూ కనిపిస్తారు. ఆంగ్లేయుల కుత్తికలు కోసిన వీరమంగై.. నేతాజీ పిలుపు అందుకున్న శివగామి.. బాపూజీకి అండగా నిలిచిన బీ అమ్మ.. ఇలా మరెందరో! భారత స్వతంత్ర దినోత్సవ వేళవారి చరిత్రను తలుచుకుందాం.. త్యాగాలను స్మరించుకుందాం.

**తెల్లదొరలను ఓడించిన వీరమంగై**

బ్రిటిష్‌వారికి వ్యతిరేకంగా రాజులు, సైనికుల పోరాటం అంటే మనకు 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటే గుర్తుకువస్తుంది. నానాసాహెబ్, రాణి లక్ష్మీబాయి లాంటివారి పేర్లే స్ఫురిస్తాయి. కానీ, అంతకంటే చాలా ఏండ్ల ముందే స్వదేశీ రాజ్యాల పాలకులు బ్రిటిష్‌వారిపై పోరాటం చేశారు. రాణి కిత్తూరు చెన్నమ్మ, వీరపాండ్య కట్టబొమ్మన్ లాంటివారు ప్రసిద్ధి చెందారు. రాణి వేలు నాచ్చియార్ కూడా ఈ కోవలోకే వస్తారు.

ఆమె 1730 జనవరి 3న తమిళనాడు రాష్ట్రం రామనాథపురంలో జన్మించారు. బ్రిటిష్‌వారిపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిన తొలి భారతీయ పాలకురాలు వేలు నాచ్చియార్. అందుకే ఆమెను తమిళులు 'వీరమంగై' అని పిలుచుకుంటారు. బ్రిటిష్‌వారిపై పోరాటం కోసం ఆమె ఆయుధాలు పట్టడం, తమిళ పోరాట కళలైన వలరి, శీలంబం, గుర్రపు స్వారీ, విలువిద్యలను నేర్చుకున్నారు. అంతేకాదు ఆమె తన మాతృభాష తమిళంతోపాటు ఇంగ్లిష్, ఉర్దూ, ఫ్రెంచి కూడా మాట్లాడగలరు.

వేలు నాచ్చియార్ వివాహం శివగంగై పాలకుడు ముత్తువడుగనాథపెరియ ఉడైయదేవర్‌తో జరిగింది. భర్త బ్రిటిష్‌వారి చేతుల్లో మరణించడంతో ఆమె స్వయంగా యుద్ధరంగంలో అడుగుపెట్టారు. మైసూరు పాలకుడు హైదర్ అలీ, గోపాల నాయకర్‌తో కలిసి ఆంగ్లేయులతో పోరాడారు. హెూరాహెూరీ పోరులో బ్రిటిష్ సైన్యంపై రాణి విజయం సాధించారు. అలా శివగంగై సంస్థానాన్ని తన అధీనంలోకి తెచ్చుకున్నారు. 1780 నుంచి మరుదు సోదరుల సహకారంతో పరిపాలన కొనసాగించారు. దశాబ్దం తర్వాత వేలు నాచ్చియార్ కూతురు వెల్లాచ్చి సంస్థానాధీశురాలు అయింది. 1796 డిసెంబర్ 25న నాచ్చియార్ మరణించారు.

**వయసులో చిన్న..పోరాటంలో మిన్న**

భారత స్వరాజ్య సమరంలో నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ ఆధ్వర్యంలో నడిచిన భారత జాతీయ సైన్యం పోరాటం ఆంగ్లేయులకు ముచ్చెమటలు పట్టించింది. సింగపూర్ నుంచి ప్రారంభమైన బోస్ పోరాటం బర్మా మీదుగా భారత దేశ సరిహద్దుల వరకు సాగింది. ఈ నేపథ్యంలో నేతాజీ ఉపన్యాసాలు ఎంతోమందిలో పోరాట స్ఫూర్తిని నూరిపోశాయి. ఆయన మాటలకు తూటాల్లా దూసుకెళ్లిన యోధుల్లో ఒకరు శివగామి అమ్మయ్యార్.

ఆమె 1933లో తమిళనాడులోని ధర్మపురి జిల్లా అణ్ణాసాగరం



గ్రామంలో జన్మించారు. మారిముత్తు ముదలియార్, చిన్నతాయి ఆమె తల్లిదండ్రులు. తన కుటుంబంతోపాటు శివగామి మలేసియాకు వలసవెళ్లారు. అక్కడ మారిముత్తు ఓ తేయాకు తోటలో పనిచేసేవారు. శివగామి మలేసియా రాజధాని కౌలాలంపూర్‌లో ఉన్న జై హింద్ హిందూ పాఠశాలలో చదువుకున్నారు. అదే సమయంలో భారత జాతీయ సైన్యం పోరాటం మొదలైంది.

అప్పుడు సుభాష్‌చంద్ర బోస్ ఉపన్యాసంతో స్ఫూర్తిపొందిన శివగామి, పదకొండేండ్ల వయసులోనే భారత జాతీయ సైన్యంలో భాగమైన 'బాలక్ సేన'లో చేరారు. అలా 1942 1945 మధ్యకాలంలో శివగామి సాంఘిక సంక్షేమ వసతి గృహంలో కేర్‌టేకర్‌గా సేవలందించారు. ఆ సమయంలో ఆమె తన సోదరుడు పరంధామ్‌తో కలిసి 'వీరవనిత' అనే వీధి నాటకం ప్రదర్శించారు. వీధుల్లో ప్రదర్శనలు ఇస్తూ భారత జాతీయ సైన్యం కోసం నిధుల సేకరణ చేపట్టారు. స్థానిక ప్రజల్లో భారత స్వాతంత్ర్య పోరాటం గురించి ప్రచారం చేశారు.

ఆమె గురించి తెలుసుకున్న నేతాజీ బర్మా రావాలని శివగామిని అడిగారు. కానీ, ఆమె అందుకు ఒప్పుకోలేదు. కాగా, రెండో ప్రపంచ యుద్ధ సమయంలో బాంబు దాడుల్లో గాయపడ్డవారిని తన సోదరుడితో కలిసి శివగామి కాపాడింది. అయితే, శివగామి ఆధ్వర్యంలో నడుస్తున్న వసతిగృహాన్ని 1943లో బ్రిటిష్ వాళ్లు స్వాధీనం చేసుకున్నారు. ఆమెను బ్రిటిష్ అధికారుల ముందు డ్యాన్స్ చేయాలని సైనికులు ఒత్తిడిచేశారు. కానీ, ఆమె ధైర్యంగా అందుకు నిరాకరించారు. రెండో ప్రపంచ యుద్ధకాలంలో అతిపిన్న వయసులోనే దేశమాత స్వాతంత్ర్యం కోసం ఆరాటపడిన శివగామిని తమిళనాడు ప్రభుత్వం 1973లో 'త్యాగ చెమ్మాళ్' పురస్కారంతో గౌరవించింది.

**స్వరాజ్య సాధనలో అమ్మ పాత్ర**

ఇప్పుడు ఎక్కువమందికి ఆబాదీ బానో బేగం పేరు అంతగా తెలియకపోవచ్చు. ఆమె స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీతో కలిసి పోరాడిన అలీ సోదరుల (మౌలానా మహమ్మద్ అలీ, మౌలానా షౌకత్ అలీ) తల్లి. జాతీయోద్యమ చరిత్రలో ఆమె 'బీ అమ్మ'గా ప్రసిద్ధి చెందారు. అంతేకాదు, స్వాతంత్ర్య పోరాటంలో చురుగ్గా పాల్గొన్న తొలి ముస్లిం మహిళగా పేరుగాంచారు. ఆమె 1850లో ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహాలో జన్మించారు.

రామ్‌పుర్ రాజ్యానికి చెందిన అబ్దుల్ అలీ ఖాన్‌ను పెళ్లి చేసుకున్నారు. అయితే ఆమె భర్త చిన్న వయసులోనే కలరాతో మరణించారు. తర్వాత బేగం తన నగలను పిల్లలు చదువుకోవడానికిగాను ఓ ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు విరాళంగా ఇచ్చేశారు. తర్వాత కాలంలో ఆమె తన కొడుకులతో కలిసి స్వాతంత్ర్య పోరాటంలో ప్రధాన ఘట్టాలైన ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఈ క్రమంలో లాహెూర్‌లో జరిగిన ఓ సమావేశంలో ఆబాదీ బానో బేగం స్ఫూర్తిదాయకమైన ఉపన్యాసం ఇచ్చారు. దేశం బ్రిటిష్ వారి చేతుల్లోకి వెళ్లడానికి భారతీయులు చేసిన పొరపాట్లను అందులో వివరించారు.

అనీబిసెంట్, తన కొడుకులను బ్రిటిష్ ప్రభుత్వం అరెస్ట్ చేసినప్పుడు దానికి నిరసనగా జరిగిన ఓ ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఖద్దరు ప్రాధాన్యం గురించి ప్రచారం చేశారు. హిందువులు ముస్లింల మధ్య ఐక్యతకు కృషిచేశారు. స్వరాజ్య సాధన కోసం భారతీయులంతా కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆధ్వర్యంలో జరిగిన సహాయ నిరాకరణ ఉద్యమంలో బేగం పాట్నా, భగల్‌పుర్ మధ్య పర్యటించారు. అదే సమయంలో జరిగిన ఖిలాఫత్ ఉద్యమం కోసం ఆమె అరవైవేల రూపాయలు సేకరించారు. అలా 1924లో తాను మరణించేవరకు ఆబాదీ బానో బేగం దేశ స్వాతంత్ర్యం కోసం కృషిచేశారు. ఆమె స్మారకంగా దిల్లీలోని జామియా మిల్లియా ఇస్లామియా విశ్వవిద్యాలయంలోని మహిళల వసతి గృహానికి 'బీ అమ్మ' పేరుపెట్టారు.



# నిత్యపూజ కోసం పువ్వులు సమకూర్చుకోవడం కష్టమవుతోందా..



అష్టోత్తర నామాలతో పాటు అష్టోత్తర పుష్పాలనూ సమర్పించడం మన పూజా విధానంలో భాగం. నిత్యపూజ కోసం అన్ని పువ్వులు సమకూర్చుకోవడం కష్టమనే ఉద్దేశంతో కొంతమంది రజత పుష్పాలను ఎంచుకుంటారు. నూట ఎనిమిది వెండిపూలు ఓ సెట్టుగా కలువ మొగ్గల ఆకారంలో.. వెండి రంగులో లభించేవి ఇన్నాళ్లూ. ఇప్పుడు, అసలు పువ్వులకు దీటుగా ఎన్నో వన్నెల్లో తయారు చేస్తున్నారు స్వర్ణకారులు.

సువర్ణ, రజతాలకు మన సంప్రదాయంలో పవిత్ర స్థానం ఉంది. ఒకప్పుడు మహారాణులు బంగారు పువ్వులతో పూజలు చేసేవారని అంటారు. కలవారి కోడలిని ఉద్దేశించి, 'బంగారు పువ్వులతో పూజ చేసుకున్నట్టుంది. ఎంత గొప్ప జీవితం అనుభవిస్తున్నదో!' అనుకునేవారు. ఇక, ఈ రోజుల్లో బంగారం ప్రియం కావడంతో వెండిపూల సెట్లు ఆ స్థానాన్ని భర్తీ చేస్తున్నాయి. అచ్చంగా వెండి రంగులోనే కనిపించేవే కాదు, బంగారు పూత పూసినవీ వస్తున్నాయి. వాటిలోనూ వైవిధ్యాన్ని కోరుకునేవారి కోసం 'ఎనామిల్ ఫ్లవర్లు' ముస్తాబవుతున్నాయి.

రకరకాల ఆకృతుల్లో, చూడచక్కని వర్ణాల్లో ఎనామిల్ పువ్వుల్ని తయారు చేస్తున్నారు. గులాబీ వన్నెలు చిందించే తామర పూలు, వింత రంగుల్లో విరిసే గన్నేరులు, ఎరుపు, పసుపు వర్ణాల్లో మందారాలు.. ఇలా అనేకరకాల పుష్పాలు వస్తున్నాయి. విభిన్న ఆకృతుల్లో ఆకట్టుకునేలా.. వీటిని తీర్చిదిద్దుతున్నారు. అర్చనకు వాడే నూట ఎనిమిది పువ్వుల సెట్లే కాదు, దేవుడి అలంకరణకు పనికొచ్చేందుకూ రకరకాల పువ్వుల్ని రూపొందిస్తున్నారు.



# కళ్లు పొడిబారుతున్నాయా?

**కళ్లలో నీళ్లు తక్కువగా ఉత్పత్తి కావడం వల్ల అవి కంటిని తేమగా ఉంచేందుకు సరిపోక కళ్లు పొడిబారుతుంటాయి. కళ్లలో నీళ్లు త్వరగా ఆవిరైపోతున్నా కూడా ఈ సమస్య వస్తుంది. దీనివల్ల కళ్లు దురదగా ఉండడం, ఎర్రబడడం, మంట అనిపించడం, వెలుగును చూడలేకపోవడం, ఏదో పడినట్లుగా గుచ్చుతుండడం లాంటి అసౌకర్యాలు కలుగుతాయి. కొన్ని ఇంటి చిట్కాలతో వీటినుంచి ఉపశమనం పొందవచ్చు. అవి...**



**వేడి గుడ్డతో ఒత్తడం:** మెత్తని గుడ్డ లేదా కొంచెం దూదిని తీసుకుని వేడి నీటిలో ముంచి గట్టిగా పిండండి. దీనిని గుండ్రంగా మడిచి మూసిన కంటి రెప్పల మీద ఉంచి చిన్నగా ఒత్తండి. వెంటనే కంటి రెప్పల్లో ఉన్న నూనె గ్రంథులు పూర్తిగా తెరుచుకుంటాయి. కంటిలో సన్నని నూనె పొర పరచుకుంటుంది. దీనివల్ల కంటిలో గరగర, మంట, దురద తగ్గుతాయి.

తేమగా ఉండేలా: కళ్లు పొడిబారకుండా నీళ్లతో నిండి తేమగా ఉండాలంటే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉన్న ఆహారం తీసుకోవాలి. చేపలు, వాల్‌నట్స్, అవిసె గింజలు, చియా గింజలను ఆహారంలో చేర్చుకోవడం వల్ల కళ్లలో నీళ్లు ఎక్కువగా ఉత్పత్తి అవుతాయి. దాహం అనిపించకపోయినా ప్రతి మూడు గంటలకు ఒకసారి గ్లాసు మంచినీళ్లు తాగాలి. కళ్లలోకి ఎక్కువగా వెలుతురు, దుమ్ము సోకకుండా జాగ్రత్త తీసుకోవాలి.

కలబందతో: కలబంద ఆకు నుంచి గుజ్జును తీసుకుని మంచినీటిలో ముంచి తీయాలి. దీనిని మూసిన కంటి రెప్పల మీద పరచాలి. ఇది కంటిలోపలికి వెళ్లకుండా జాగ్రత్త తీసుకోవాలి. పది నిముషాల తరవాత కళ్లను కడగాలి. ఇలా రోజుకు రెండుసార్లు చేస్తూ ఉంటే కలబందలోని ఔషధ గుణాల వల్ల కళ్లవాపు, దురద తగ్గుతాయి.


**20-20-20 నిబంధనతో:** ఎక్కువసేపు కంప్యూటర్‌ను చూస్తూ పనిచేయడం వల్ల రెప్పపాటు తగ్గి కళ్లు పొడిబారుతాయి. రెప్పపాటు వల్లనే కన్నీళ్లు వ్యాపించి కన్ను మొత్తం తేమగా ఉంటుంది. అందుకే ఈ 20-20-20 నిబంధనను పాటించాలి. ఇందులో ప్రతి 20 నిమిషాలకోసారి 20 అడుగుల దూరంలో ఉన్నవాటిని 20 సెకండ్లపాటు చూస్తూ ఉండాలి. ఇలా తరచూ చేస్తూ ఉంటే కంప్యూటర్ స్క్రీన్ వల్ల కలిగే అలసట తగ్గి కన్ను విశ్రాంతి పొందుతుంది. పచ్చని చెట్లను, ఆకాశాన్ని, ఎగిరే పక్షులను, పారే నీటిని చూస్తున్నా కూడా కళ్లకు తేలికపాటి వ్యాయామం చేసినట్లవుతుంది.

**కీరాతో:** కీరాను సన్నని చక్రాలుగా కోసి కళ్లమీద ఉంచుకోవాలి. కనీసం పావుగంటసేపు కళ్లు మూసుకుని విశ్రాంతి తీసుకోవాలి. కీరాలో ఉన్న నీరు, యాంటీ ఆక్సిడెంట్లు కంటి చుట్టూ ఉన్న చర్మానికి తేమని అందించి కళ్లకు చల్లదనాన్ని కలిగిస్తాయి. కళ్లలో దురద తగ్గుతుంది. చల్లని పాలలో దూదిని ముంచి కళ్లమీద ఉంచుకున్నా కూడా కళ్లు విశ్రాంతి పొందుతాయి.

### పండ్లు తింటే

# రక్తపోటు పరార్!

రక్తపోటును అదుపులో ఉంచుకోవాలంటే పండ్లను అధికంగా తీసుకోమంటున్నారు పరిశోధకులు. యాపిల్స్, పియర్స్, ద్రాక్షలు, ఎండు ద్రాక్షలు, ఇతర డ్రైఫ్రూట్స్ తీసుకుంటే రక్తపోటు పెరిగే అవకాశం తక్కువని సూచిస్తున్నారు. పండ్లు ఎక్కువగా తీసుకోని వాళ్లకంటే పండ్లు తినేవాళ్లలో అధిక రక్తపోటు అవకాశం చాలా తక్కువ. బ్రాకోలి, క్యారెట్ లాంటి కూరగాయలు కూడా అధిక రక్తపోటును తగ్గించడంలో తోడ్పడతాయి. ఈ పండ్లు, కూరగాయల్లో పొటాషియం, ఫ్లేవినాయిడ్లు సమ ృద్ధిగా ఉంటాయి. ఈ రెండూ కూడా రక్తపోటును తగ్గించడంలో కీలకమైనవని చెబుతున్నారు పోషకాహార నిపుణులు.



# స్టాక్ మార్కెట్ల జోరు.. సరికొత్తగా జీవితకాల గరిష్ఠాలకు సూచీలు..!

**న్యూఢిల్లీ- నవభూమి:**దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం మరోసారి సరికొత్త జీవితకాల గరిష్ఠాలకు చేరుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల పవనాలతో మార్కెట్లలో లాభాల్లో కొనసాగిన మార్కెట్లు.. చివరకు రికార్డు స్థాయిలో ముగిశాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. ఉదయం 80,107.21 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,397.17 పాయింట్ల వద్ద గరిష్ఠానికి చేరుకొని ఆల్‌టైమ్ హైకి చేరుకున్నది. చివరకు 391.26 పాయింట్ల లాభంతో 80,351.64 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం కి(క్రి)తం సెషన్‌తో పోలిస్తే 24,351.00 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది.



చివరలో కొనుగోళ్ల మద్దతుతో 24,443.60 పాయింట్లకు పెరిగి జీవితకాల గరిష్ఠానికి చేరింది. చివరకు 112.65 పాయింట్లు పెరిగి.. 24,433.20 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,771 షేర్లు పెరిగాయి. మరో 1,664 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో మారుతీ సుజుకీ, ఎంఅండ్ఎం, ఐటీసీ, టైటాన్ కంపెనీ, దివీస్ ల్యాబ్స్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. ఓఎన్‌జీసీ, టాటా కన్స్యూమర్, రిలయన్స్ ఇండస్ట్రీస్, శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్ నష్టపోయాయి. ఐటీ, ఎనర్జీ మినహా అన్ని రంగాల సూచీలు ఆటో, ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్, రియల్టీ షేర్లు ఒకటి నుంచి 2శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు సానుకూలంగా ముగిశాయి.




# బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..



బంగారం వెండి కొనుగోలు చేయాలనుకుంటున్నారా? నూతన సంవత్సరంలో బంగారం రేట్లు కాస్త స్థిరంగానే కొనసాగుతున్నాయి. ఆదివారంతో పోల్చుకుంటే ఈ రోజు (డిసెంబర్ 13న) బంగారం ధరల్లో స్వల్ప తగ్గుదల నమోదైంది. ఈ నేపథ్యంలో నేడు (డిసెంబర్ 13న) ఉదయం 6.30 గంటల సమయానికి 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. రూ. 79, 640 వద్ద కొనసాగుతోంది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 73, 000గా ఉంది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 79, 790కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 73, 140కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 79, 630కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 72, 990కి చేరింది. వెండి ధరలు కేజీకి వంద రూపాయలు తగ్గాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం రేట్లు (10 గ్రాములకు) (24 క్యారెట్, 22 క్యారెట్)**

హైదరాబాద్‌లో రూ. 79, 630, రూ. 72, 990
విజయవాడలో రూ. 79, 630, రూ. 72, 990
ఢిల్లీలో రూ. 79, 790, రూ. 73, 140
ముంబైలో రూ. 79, 630, రూ. 72, 990
వడోదరలో రూ. 79, 690, రూ. 73, 040
కోల్‌కతాలో రూ. 79, 630, రూ. 72, 990
చెన్నైలో రూ. 79, 630, రూ. 72, 990
బెంగళూరులో రూ. 79, 630, రూ. 72, 990
కేరళలో రూ. 79, 630, రూ. 72, 990
పుణెలో రూ. 79, 630, రూ. 72, 990

ప్రధాన నగరాల్లో వెండి ధరలు (కేజీకి)

హైదరాబాద్‌లో రూ. 1, 00, 900
విజయవాడలో రూ. 1, 00, 900
ఢిల్లీలో రూ. 93, 400
చెన్నైలో రూ. 1, 00, 900
కోల్‌కతాలో రూ. 93, 400
కేరళలో రూ. 1, 00, 900
ముంబైలో రూ. 93, 400
బెంగళూరులో రూ. 93, 400
వడోదరలో రూ. 93, 400
అహ్మదాబాద్‌లో రూ. 93, 400



# 45 రోజుల వేడుక.. రూ. 2,00,000 లక్షల కోట్ల బిజినెస్..

**న్యూఢిల్లీ-నవభూమి:**ఉత్తర్ ప్రదేశ్(%ఖ్శుతీ జూతీఖఎవంప్త్ర%)లోని ప్రయాగ్‌రాజ్‌లో ఈరోజు (జనవరి 13) నుంచి మహా కుంభమేళా 2025 ప్రారంభమైంది. ఈ సందర్భంగా సంగమ పవిత్ర జలాల్లో స్నానం చేసేందుకు కోట్లాది మంది భక్తులు ప్రయాగ్ రాజ్ చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా గంగా, యమున, సరస్వతి నదులు కలిసే ప్రదేశంలో స్నానం ఆచరించి, పూజలు చేస్తే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. దీంతో కుంభమేళాలో పాల్గొనేందుకు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. కుంభమేళా భారతదేశంలోని నాలుగు ప్రధాన పవిత్ర స్థలాలలో జరుగుతుంది. హరిద్వార్ (ఉత్తరాఖండ్), ఉజ్జయిని (మధ్యప్రదేశ్), నాసిక్ (మహారాష్ట్ర), ప్రయాగ్‌రాజ్ (ఉత్తర్ ప్రదేశ్). ఈ సంవత్సరం ప్రధాన అమృత స్నానాలు జనవరి 14 (మకర సంక్రాంతి), జనవరి 29 (మౌని అమావాస్య), ఫిబ్రవరి 3 (బసంత్ పంచమి), ఫిబ్రవరి 12 (మాఘి పూర్ణిమ), ఫిబ్రవరి 26 (మహాశివరాత్రి) తేదీలలో ఉంటాయి.దీంతో ఈ సంవత్సరం మహా కుంభమేళాకు 40 కోట్లకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా. ఇది అమెరికా, రష్యా మొత్తం జనాభా కంటే ఎక్కువ కావడం విశేషం. ఈ మహా కుంభమేళా నిర్వహణ కోసం ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 7,000 కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌ను కేటాయించింది. ఫిబ్రవరి 26 వరకు కొనసాగే ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు కూడా శుభప్రదం అవుతుంది. ఈ మహా కుంభమేళా కారణంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఖజానాకు భారీగా నిధులు వచ్చే అవకాశం ఉంది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం మహా కుంభమేళా 2025 ద్వారా ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.ఇక్కడికి వచ్చే ప్రతి భక్తుడు సగటున రూ. 5,000 ఖర్చు చేస్తే, ఈ కార్యక్రమం నుంచి వచ్చే మొత్తం ఆదాయం రూ.2 లక్షల కోట్లు అవుతుందని అంచనా. కొన్ని అంచనాల ప్రకారం భక్తుల తలసరి వ్యయం రూ. 10,000 వరకు చేరవచ్చని చెబుతున్నారు. అయితే అయితే మొత్తం ఆర్థిక ప్రభావం రూ. 4 లక్షల కోట్లకు చేరుకుంటుందని చెబుతున్నారు. దీంతో యూపీ జీడీపీ 1 శాతానికి పైగా పెరుగుతుందని అంచనా. అయితే 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన అర్ధ కుంభమేళా ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.1.2 లక్షల కోట్లు వచ్చిందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇటీవల అన్నారు. ఈసారి మహా కుంభమేళాకు 40 కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. దీంతో ఈసారి మరింత ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంది.కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ప్రకారం మహా కుంభమేళా నుంచి వివిధ పరిశ్రమలు ప్రయోజనం పొందుతాయని భావిస్తున్నారు. ప్యాకేజ్డ్ ఫుడ్స్, వాటర్, బిస్కెట్లు, జ్యూస్‌లు, ఇతర ఆహార పదార్థాల వ్యాపారం దాదాపు రూ.20,000 కోట్ల టర్నోవర్‌ను సృష్టిస్తుందని అంచనా. దీంతోపాటు ప్రసాదం, మతపరమైన దుస్తులు, నూనె, దీపాలు, గంగా జలం, విగ్రహాలు, ధూపం కర్రలు, మతపరమైన పుస్తకాలు వంటి ఇతర ఉత్పత్తుల ద్వారా రూ. 20,000 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

# ఎలక్ట్రిక్ ట్రక్ మార్కెట్‌ను పెంచే పిఎం ఈ-డ్రైవ్: డిఐసివి సత్యకమ్ ఆర్య



**న్యూఢిల్లీ-నవభూమి:**ఈ కార్యక్రమం వాహనాల ఆధునికతను ప్రోత్సహించడమే కాకుండా ఎలక్ట్రిక్ వాహనాల యొక్క పరిచయం కోసం అనుకూలమైన వాతావరణాన్ని కూడా కల్పిస్తుందని సత్యకమ్ ఆర్య, డిఐసివి యొక్క ఎండి - సిఇఓ, చెప్పారు.
కార్బన్-తటస్థ సంచారానికి భారతదేశపు పరివర్తనలో ప్రభుత్వపు పిఎం E-డ్రైవ్ పథకం ప్రధానమైన చర్యగా డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికిల్స్ (డిఐసివి) ప్రశంశించింది. డిఐసివి మేనేజింగ్ డైరెక్టర్ -సిఇఓ సత్యకమ్ ఆర్య ఎలక్ట్రిక్ వాహనాల ఉపయోగాన్ని పథకం పెంచే అవకాశం ఉందని తెలిపారు, కంపెనీ సుస్థిరతా లక్ష్యాలతో పరిపూర్ణంగా అనుసంధానం చేసారు.
పాత ట్రక్స్ ను నిర్మూలించడాన్ని పిఎం E-డ్రైవ్ పథకం ప్రోత్సహిస్తుంది, ఇది మెరుగైన భద్రతా ప్రామాణాలను ఉద్గారాలను తగ్గించడాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ చొరవ వాహనాల ఆధునికీకరణను ప్రోత్సహించడమే కాకుండా ఎలక్ట్రిక్ వాహనాలను పరిచయం చేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని కూడా కల్పిస్తుందని ఆర్య అన్నారు.
"పిఎం E-డ్రైవ్ పథకం భారతదేశంలో కార్బన్-తటస్థ సంచారానికి పరివర్తనను పెంచడంలో కీలకమైన చర్యను గుర్తిస్తుంది. పాత ట్రక్స్ ను తొలగించడానికి ప్రోత్సాహకాలను అనుసంధానం చేయడం ద్వారా, పథకం మెరుగైన భద్రతా ప్రమాణాలను ప్రోత్సహించడమే కాకుండా ఉద్గారాలను కూడా తగ్గిస్తుంది, వాహనాల ఆధునికీకరణను కూడా ప్రోత్సహిస్తుంది, డైమ్లర్ ఇండియా కమర్షియల్ వాహనాలలో మా లక్ష్యాలతో పరిపూర్ణంగా అనుసంధానం చేస్తుంది" అని ఆర్య ఒక ప్రెస్ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు.
రూ.10,900 కోట్ల పిఎం E-డ్రైవ్ పథకం, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచడం ఛార్జింగ్ మౌలికసదుపాయాలను విస్తరించే లక్ష్యంతో అక్టోబర్ 1 నుండి అమలవుతోంది. మార్చి 31, 2026 వరకు కొనసాగే ఈ పథకం, మార్చిలో ముగిసిన గత రూ. 11,500 కోట్ల ఫాస్టర్ అడాప్షన్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆఫ్ (హైబ్రీడ్ ) ఎలక్ట్రిక్ వెహికిల్స్ కార్యక్రమాన్ని నిర్మూలించింది.
ఇంకా, ఎలక్ట్రిక్ ట్రక్స్ ను వినియోగించడాన్ని ప్రోత్సహించడంలో ఛార్జింగ్ మౌలికసదుపాయాల విస్తరణ పైన పథకం దృష్టి కేంద్రీకరించాలని, దీర్ఘకాలం సుస్థిరాభివృద్ధి కోసం కావలసిన మద్దతును కేటాయించాలని ఆర్య అన్నారు. "ఈ కార్యక్రమం వాణిజ్య వాహనాల రంగంలో గణనీయమైన అవకాశాలను అందిస్తుంది, పర్యావరణానుకూలమైన భవిష్యత్తు కోసం పరిశుభ్రమైన, సమర్థవంతమైన మరియు సాంకేతికపరంగా ఆధునిక రవాణా పరిష్కారాలను అభివృద్ధి చేస్తుందని" ఆయన వ్యాఖ్యానించారు.ప్రపంచంలో అతి పెద్ద ట్రక్ తయారీదారు యొక్క భారతదేశపు అనుబంధ సంస్థ, డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికిల్స్ దేశంలో జీరో-ఉద్గారాల ట్రక్ మార్కెట్ లోకి ప్రవేశించినట్లు ప్రకటించిన నెల రోజుల తరువాత ఈ పురోగతి కలిగింది. కంపెనీ దేశంలో తమ లైట్-డ్యూటీ ఎలక్ట్రిక్ ట్రక్ eCante క్లీనికల్ ప్రయోగం ప్రారంభించింది, ఇది రాబోయే 6-12 నెలల్లో రోడ్ల పైకి రానుంది అని కంపెనీ ఏప్రిల్ లో గతంలో పేర్కొంది.దేశంలో ఈ-కామర్స్ కోసం పెరుగుతున్న అవసరాలకు సేవలు అందించడానికి భారతదేశపు మార్కెట్‌లో eCante మూడవ తరం కూర్పు చేయబడుతుంది. మోడల్ విడుదల కూడా భారత్ బెంజ్ యొక్క 3.5 నుండి 7.5 టన్నుల ట్రక్ కూడా మార్కెట్‌లో ప్రవేశించడాన్ని సూచిస్తుంది- ఇప్పటి వరకు కంపెనీకి ఇక్కడ ఉనికి లేదు.ఇప్పటి వరకు అంతర్జాతీయంగా, డైమ్లర్ ట్రక్స్ రోడ్డు పైన 8 మిలియన్ కిలోమీటర్స్ తో ప్రపంచవ్యాప్తంగా 2500 eCantersను విక్రయించాయి. మిట్సుబిషి ఫ్యూజో ప్లాట్‌ఫాం ఆధారంగా, లైట్-డ్యూటీ ట్రక్ జపాన్ లో మరియు యూరప్ లో కూడా కూర్చబడింది మరియు భారతదేశం మూడవ ప్రధాన మార్కెట్ కాబోయే భారతదేశంలో ఈ మోడల్ ను స్థానికంగా కూర్చబడుతుంది.

# అదరగొట్టిన అంబానీ సంస్థ.. 3 నెలల్లోనే 2.67 లక్షల కోట్ల ఆదాయం.. దూసుకెళ్తున్న రిలయన్స్ షేరు!



**న్యూఢిల్లీ- నవభూమి:** దేశంలోనే అత్యంత ధనవంతుడు, దిగ్గజ పారిశ్రామిక వేత్త ముకేశ్ అంబానీ మళ్లీ పుంజుకున్నారు. ఆయన సంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ క్యూ3లో రికార్డు స్థాయిలో ఫలితాలు నమోదు చేసింది. రిటైల్ బిజినెస్ సహా టెలికాం ఆదాయాలు పెరగడంతో రిలయన్స్ కంపెనీ లాభం సమీక్షా త్రైమాసికంలో రూ. 18 వేల కోట్లకుపైగా, ఆదాయం రూ. 2.67 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలోనే మార్కెట్లు పడుతున్నా స్టాక్ జనవరి 17న దూసుకెళ్తోంది. మార్కెట్ విలువ పరంగా దేశంలోనే అతిపెద్ద కంపెనీ అయిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్- డిసెంబర్ త్రైమాసికంలో మంచి ఫలితాలు నమోదు చేసింది. 3 నెలల కాలంలో నికర లాభం 7.40 శాతం పెరిగి రూ. 18,540 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఇదే సమయంలో లాభం రూ. 17,256 కోట్లుగానే ఉంది. ముఖ్యంగా రిలయన్స్ రిటైల్ బిజినెస్ పుంజుకోవడం సహా ఇంకా టెలికాం సెక్టార్ నుంచి కూడా ఆదాయాలు పెరగడం కలిసొచ్చింది. మరోవైపు.. సంస్థకు ప్రధానమైన చమురు- పెట్రోకెమికల్స్ బిజినెస్ కూడా స్థిరంగా ముందుకెళ్తుండటం సంస్థ రాణించేందుకు దోహదం చేసింది. ఇక కార్యకలాపాల ద్వారా సంస్థ ఆర్జించిన ఆదాయాలు సమీక్షా త్రైమాసికంలో 7.70 శాతం పెరిగి రూ. 2.67 లక్షల కోట్లకు చేరుకుంది.రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో రిలయన్స్ రిటైల్ లాభం రూ. 3458 కోట్లుగా ఉండగా.. స్థూల ఆదాయం రూ. 90,333 కోట్లుగా వచ్చింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో చూస్తే వరుసగా 10, 8.75 శాతం మేర పెరిగాయి. ఇక జియో ఇన్ఫోకామ్ లాభం 24 శాతం మేర పెరిగి రూ. 6477 కోట్లకు చేరుకుంది. జియో కస్టమర్ల సంఖ్య కూడా పెరిగింది. వినియోగదారుడిపై సగటు ఆదాయం కూడా పెరగడంతో లాభాలు పెరిగాయి.అయితే ఈ సమయంలోనే సంస్థ మంచి ఫలితాలు నమోదు చేసిన తరుణంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్ కూడా పుంజుకుంది. కొద్ది రోజుల కిందట భారీగా పడిపోయి రూ. 1201.50 వద్ద 52 వారాల కనిష్టాన్ని తాకిన స్టాక్.. మళ్లీ ఫలితాలకు ముందు నుంచి పుంజుకుంటోంది. ఇక ఇప్పుడు మంచి ఫలితాలు నమోదు చేసిన క్రమంలో స్టాక్ సెషన్ ఆరంభంలో బాగా పుంజుకుంది. ఇంట్రాడేలో దాదాపు 4 శాతం లాభంతో రూ. 1326 వద్ద గరిష్టాన్ని తాకింది. అయితే మార్కెట్లు పడిపోతున్న నేపథ్యంలో స్టాక్ కూడా దిగొస్తోంది. ప్రస్తుతం వార్త రాస్తున్న సమయంలో (ఉదయం 11 గంటలకు) రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు ధర 1.50 శాతానికిపైగా పెరిగి రూ. 1286 లెవెల్స్‌లో ఉంది. షేరు పుంజుకుంటున్న తరుణంలో కంపెనీ మార్కెట్ విలువ కూడా భారీగా పెరిగింది. ఇప్పుడు రూ. 17.40 లక్షల కోట్ల వద్ద ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ. 1608.80 వద్ద ఉండగా.. కనిష్ట ధర రూ. 1201.50 గా ఉంది. గత 5 రోజుల వ్యవధిలో ఈ స్టాక్ 4 శాతానికిపైగా పెరగ్గా.. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 5 శాతానికిపైగా పుంజుకుంది. గత 6 నెలల్లో చూస్తే 18 శాతానికిపైగా స్టాక్ పడిపోవడం గమనార్హం. ఇక సానుకూల ఫలితాల నేపథ్యంలోనే పలు బ్రోకరేజీలు రిలయన్స్ ఇండస్ట్రీస్ టార్గెట్ ప్రైస్ పెంచేస్తున్నాయి. బై రేటింగ్ ఇస్తున్నాయి. ఏదేమైనా స్టాక్స్‌లో ఇన్వెస్ట్ చేసే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

# 25 ఏళ్లు.. రూ.85 లక్షల కోట్లు



**న్యూఢిల్లీ-నవభూమి:**సరళీకృత ఆర్థిక విధానాలతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)కు భారత్ కేంద్రంగా మారుతోంది. 2000 సంవత్సరం సెప్టెంబరు నుంచి 2024 సెప్టెంబరు మధ్య కాలంలో మన దేశం 1,03,340 కోట్ల డాలర్ల (సుమారు రూ.84.5 లక్షల కోట్లు) ఎఫ్‌డీఐని ఆకర్షించింది. పారిశ్రామిక, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక శాఖ (డీపీఐఐటీ) ఆదివారం ఇందుకు సంబంధించిన గణాంకాలు విడుదల చేసింది. ఈక్విటీ పెట్టుబడులు, ఆ పెట్టుబడులపై వచ్చిన ఆదాయాన్ని తిరిగి పెట్టుబడిగా పెట్టడం, ఇతర మూలధన పెట్టుబడులన్నీ ఎఫ్‌డీఐ కోవలోకి వస్తాయి. ఈ పాతికేళ్లలో మన దేశానికి వచ్చిన మొత్తం ఎఫ్‌డీఐలో 25 శాతం ఒక్క మారిషస్ నుంచే రావడం విశేషం. సింగపూర్ (24 శాతం), అమెరికా (10 శాతం), నెదర్లాండ్ (7 శాతం), జపాన్ (6 శాతం), యూకే (5 శాతం), యూఏఈ (3 శాతం) వరుసగా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.
కేమన్ ఐలాండ్స్, జర్మనీ, సైప్రస్ నుంచి 6 శాతం పెట్టుబడులు వచ్చినట్టు డీపీఐఐటీ తెలిపింది. ఈ కాలంలో మారిషస్ నుంచి 17,718 కోట్ల డాలర్లు, సింగపూర్ నుంచి 16,747 కోట్ల డాలర్లు, అమెరికా నుంచి 6,780 కోట్ల డాలర్ల విదేశీ పెట్టుబడులు వచ్చాయి.

**అన్ని రంగాల్లోకి..**

సేవల విభాగం, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, టెలికమ్యూనికేషన్స్, ట్రేడింగ్, కన్‌స్ట్రక్షన్ డెవల్‌పమెంట్, ఆటోమొబైల్, కెమికల్స్, ఫార్మాస్యూటికల్స్ రంగాల్లోకి పెద్దఎత్తున ఎఫ్‌డీఐ వచ్చినట్లు డీపీఐఐటీ తెలిపింది. కాగా 2004-14 కాలంతో పోల్చితే 2014-24 మధ్య కాలంలో దేశంలోకి వచ్చిన ఎఫ్‌డీఐ ఏకంగా 119 శాతం మేర పెరిగిందని పేర్కొంది.

ఎఫ్‌పీఐల
**పెట్టుబడులు షురూ**

గత రెండు నెలలుగా అమ్మకాలతో హోరెత్తించిన విదేశీ పోర్టుఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) మళ్లీ భారత స్టాక్ మార్కెట్లో పెట్టుబడులకు దిగారు. ఈ నెల తొలి వారంలోనే రూ.24,454 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. అక్టోబరులో రూ.94,017 కోట్లు, నవంబరులో రూ.21,612 కోట్ల పెట్టుబడులను ఎఫ్‌పీఐలు వెనక్కి తీసుకున్నాయి. కుదుటపడుతున్న అంతర్జాతీయ పరిస్థితులు, అమెరికా కేంద్ర బ్యాంక్ ఫెడ్ రిజర్వ్ ఈ నెల మరోసారి వడ్డీ రేట్లు తగ్గించబోతోందన్న అంచనాలతో ఎఫ్‌పీఐలు మళ్లీ కొనుగోళ్లకు దిగాయని భావిస్తున్నారు. ట్రంప్ ఆర్థిక విధానాలు, మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలు, జీడీపీ వృద్ధి రేటు ముందు ముందు మన దేశంలో ఎఫ్‌పీఐల పెట్టుబడులను నిర్ణయించనున్నాయి.

**ఈ వారం 11 ఐపీఓలు**

ఐపీఓ మార్కెట్లోనూ జోరు పెరుగుతోంది. రూ.18,500 కోట్ల సమీకరణ కోసం ఈ వారం 11 కంపెనీలు పబ్లిక్ ఇష్యూలకు వస్తున్నాయి. ఇందులో ఐదు విశాల్ మెగా మార్ట్, ఫిన్‌టెక్ కంపెనీ ఒన్ మొబిక్విక్ సిస్టమ్స్, ఇన్వెంచరస్ నాలెడ్జ్ సొల్యూషన్స్ లిమిటెడ్, ఇంటర్నేషనల్ జెమ్మాలాజికల్ ఇనిస్టిట్యూట్, హైదరాబాద్ కేంద్రంగా పని చేసే సాయి లైఫ్ సైన్సెస్ పెద్ద కంపెనీల ఐపీఓలు. మిగతా ఆరు ఐపీఓలు మాత్రం ఎస్ఎంఈ విభాగం నుంచి వస్తున్నాయి.

# ప్రసారానికి సిద్ధమైన ఎంటీవీ రోడీస్ డబుల్ క్రాస్ అల్టిమేట్ అడ్వెంచర్!




**న్యూఢిల్లీ- నవభూమి:** ఐకానిక్‌గా 20వ ఏడాదిలోకి అడుగుపెట్టిన, అత్యంత ప్రేక్షకాదరణ పొందిన రియాలిటీషో %మీఎ =శ్ఖుఎఅవం% తన అభిమానులకు అత్యంత సాహసోపేతమైన, విలక్షణమైన సీజన్- %మీఎ =శ్ఖుఎఅవం% డబుల్ క్రాస్! అందించేందుకు సిద్ధమైంది. ఇప్పటికే చక్కని గుర్తింపు దక్కించుకున్న ఈ రియాల్టీ షో ఇప్పటి సీజన్‌తో వీక్షకుల్లో మరింత ఉత్కంఠతను పెంచుతూ, ప్రపంచంలో అన్ని చోట్లా కనిపించే ద్రోహం, అరుదుగా కనిపించే నమ్మకాల ప్రతి కదలికకు రెండు వైపులా పదునున్న కత్తిగా కొనసాగుతుంది. ఈ సీజన్‌లో, అభిమానులు ఉత్కంఠతతో కూడిన ప్రయాణాన్ని చేస్తారు. అవతార్ స్పోర్ట్స్ న్యూట్రిషన్, పోకో సహకారంతో రూపొందుతున్న, హీరో కరిజ్మా %MTV Roadies% డబుల్ క్రాస్, జనవరి 11న ప్రతి శని, ఆదివారాలు సాయంత్రం 7 గంటలకు జియోసినిమాలో ప్రసారం అవుతుంది.ఈ ఉత్సాహభరితమైన షోను, ఓజీ రోడీ రణ్విజయ్ సింఘా వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. ఆయన హోస్ట్‌గా తిరిగి రావడంతో షో తన ఘన వారసత్వాన్ని ప్రేక్షకుల మదిలో మరింత సుస్థిర స్థానాన్ని దక్కించుకోనుంది. రియాల్టీ షోలో పాల్గొంటున్న ప్రతినిధులు ధీమాతో తమ ప్రయాణాన్ని కొనసాగిస్తూ, తమ ప్రత్యేక శైలితో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. ఎంటీవీ రోడీస్‌తో అద్భుతమైన తన 10 ఏళ్ల ప్రయాణానికి సంబంధించిన వేడుకను ఆచరించుకుంటున్న గ్యాంగ్ లీడర్ ప్రిన్స్ నరులా, మాస్టర్ వ్యూహకర్తగా, నిర్భయ పోటీదారుగా తన వారసత్వాన్ని పటిష్టం చేసుకోనున్నారు. తన ట్రేడ్‌మార్క్ జ్ఞానం, నిప్పులాంటి శక్తితో కలిపి, ఒక ఉత్తేజకరమైన పునరాగమనంతో నేహా ధూపియా తిరిగి వస్తున్నారు. ప్రస్తుత ఛాంపియన్ రియా చక్రవర్తి తన టైటిల్‌ను కాపాడుకునేందుకు ప్రయత్నించనున్నారు. అదే విధంగా, యూత్ ఐకాన్ ఎల్విష్ యాదవ్ తన ముసుగులు లేని వ్యక్తిత్వంతో, తన ఉత్సాహాన్ని ప్రదర్శించేందుకు గ్యాంగ్ లీడర్‌గా అరంగేట్రం చేస్తున్నాడు. కఠినమైన మలుపులు, తీవ్రమైన సవాళ్లతో, పోటీదారులు తీసుకునే ప్రతి నిర్ణయం వారి విధిని మార్చుతూ, హై-స్టేక్ ఆటను ముందుకు కొనసాగేలా చేస్తుంది. పోటీదారులు, గ్యాంగ్ లీడర్ల ఇద్దరి మధ్య ఎప్పటికప్పుడు విచ్చినమయ్యే పొత్తులు, ఆటను మార్చే ఎత్తుగడలు వీక్షకులను ఉత్కంఠతకు గురిచేస్తాయి. ఈ అనుభవానికి ఉత్తేజకరమైన కొత్త కోణాన్ని జోడిస్తూ జియో సినిమాలో మాత్రమే ప్రత్యేకంగా అందుబాటులో ఉన్న (గ్రూప్ డిస్కషన్) లైవ్ రా ఎక్స్‌ప్రీరియన్స్ అరంగేట్రం అని చెప్పవచ్చు. శైలిని నిర్వచించే షో చరిత్రలో మొట్టమొదటిసారిగా, దేశంలోని అతిపెద్ద అడ్వెంచర్ రియాలిటీ షోలో పాల్గొనే సభ్యుల మ్యాడ్‌నెస్, నాటకీయతను అభిమానులు ప్రత్యేకంగా, ఫిల్టర్ లేకుండా వీక్షించవచ్చు.

# ఐఫోన్ లవర్స్‌కు గుడ్‌న్యూస్.. త్వరలోనే ఆపిల్ నుంచి మడతబెట్టేఫోన్ వచ్చేస్తోంది..!




**న్యూఢిల్లీ-నవభూమి:**మార్కెట్‌లో ఆపిల్ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉన్నది. ముఖ్యంగా ఐఫోన్లకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో మొబైల్ కంపెనీలు ఫోల్డబుల్ ఫోన్లపై దృష్టి సారిస్తున్నాయి. ఇప్పటి వరకు శామ్‌సంగ్, వన్‌ప్లస్ తదితర కంపెనీలు ఫోల్డబుల్ మొబైల్స్‌ని పరిచయం చేశాయి. ఆపిల్ మాత్రం ఫోల్డబుల్‌పై దృష్టి మాత్రం సారించలేదు. ప్రస్తుతం కంపెనీ ఫోల్డబుల్ మోడల్‌పై దృష్టి సారించినట్లు సమాచారం. అయితే, కంపెనీ అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ.. ఆపిల్ తొలి ఫోల్డబుల్ ఐఫోన్‌ని 2026 నాటికి లాంచ్ చేయనున్నదని ఓ నివేదిక తెలిపింది. ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ గత కొద్దిరోజులుగా స్థిరమైన వృద్ధిని సాధించింది. ఈ రంగంలో శాంసంగ్, హువావే, మోటరోలా తదితర ప్రధాన కంపెనీలు ముందున్నాయి. శామ్‌సంగ్ జెడ్- సిరీస్‌తో మార్కెట్‌లో ముందంజలో ఉన్నది. ప్రతి కొత్త వెర్షన్‌తో డిజైన్‌తో పాటు క్వాలిటీని సైతం మెరుగుపరుస్తూ వస్తున్నది.
ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేస్తుందన్న వార్త వినియోగదారుల్లో ఉత్సాహాన్ని పెంచింది. ఆపిల్ ఫోల్డబుల్ ఐఫోన్ మార్కెట్లో కొత్త అవకాశాలను తెరిచి, యూజర్లకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్‌ను అందించనుందని నివేదిక పేర్కొంది. ఇటీవల డీఎస్- సీసీ (డిస్‌ప్లే సప్లై చైన్ కన్సల్టెంట్స్) నివేదిక 2019 నుంచి 2023 వరకు ప్రతి సంవత్సరం 40 వృద్ధి చెందుతున్న తర్వాత.. 2024లో మార్కెట్ కేవలం 5శాతం పెరుగుతుందని అంచనా వేస్తూ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ మార్కెట్ సవాళ్లను హైలైట్ చేసింది. 2024లో థర్డ్ క్వార్టర్‌లో ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ డిస్‌ప్లేల డిమాండ్ సంవత్సరానికి 38శాతానికి తగ్గింది. ఫ్లెక్సిబుల్ ఓఎల్ఈడీ డిస్‌ప్లే మిలియన్ల సార్లు ఫోల్డ్ చేసినా ఎలాంటి నష్టం లేకుండా పని చేస్తుంది. ఆపిల్ కొత్త డిజైన్.. ప్రస్తుత ఐఫోన్ ఫీచర్స్, కొత్త ఫోల్డింగ్ మెకానిజానికి జోడించడం ద్వారా ఓ ప్రత్యేకమైన ఎక్స్‌పీరియన్స్ అందించనున్నది. ఆపిల్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్స్ అందుబాటులోకి వస్తే మార్కెట్‌పై భారీ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ఇప్పటికే ఆపిల్ ఉత్పత్తులు మార్కెట్లకు భారీగా డిమాండ్ ఉన్న విషయం తెలిసిందే.



# ఈవీఎంను పగలకొట్టింది పిన్నెల్లి కాదట!

**ఆంధ్రప్రదేశ్ - నవభూమి:** ఇటీవల ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆ రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో హింస చెలరేగిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో జరిగిన హింసాత్మక ఘటనలు దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి. మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎం పగులకొట్టడం వెబ్ క్యామ్‌ల సాక్షిగా వెలుగుచూసింది. అంతేకాకుండా దీన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించిన టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపైన పిన్నెల్లి అనుచరులు దాడి చేయడం, బయట ఒక మహిళకు పిన్నెల్లి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేయడం హాట్ టాపిక్ గా మారింది. ఇవన్నీ ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన వెబ్ క్యామ్ ల్లోనే నిక్షిప్తమయ్యాయి. సింగిల్ పేరెంట్ కిడ్... బుమ్రా ఫ్లాష్ బ్యాక్ తెలుసా? ఈ నేపథ్యంలో ఎన్నికల సంఘం పిన్నెల్లిపై పలు కేసులను నమోదు చేయించింది. అలాగే సీఐ నారాయణస్వామిపై పిన్నెల్లి, ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి హత్యాయత్నం చేశారనే ఆరోపణలతో పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ఉన్న పిన్నెల్లిని పోలీసులు తమ కస్టడీకి తీసుకుని విచారించారు. ఈ నేపథ్యంలో పిన్నెల్లి సంచలన విషయాలు వెల్లడించినట్టు తెలిసింది. తాను అసలు పోలింగ్ రోజున పల్నాడు జిల్లా రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రానికి వెళ్లలేదని చెప్పినట్టు సమాచారం. ఈవీఎంను తాను పగలగొట్టలేదని ఆయన స్పష్టం చేశారు. అలాగే టీడీపీ ఏజెంట్ నంబూరి శేషగిరిరావు ఎవరో తనకు తెలియదని

# 20 ఏళ్ల తర్వాత.. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో పీవీ ఫోటో



**న్యూఢిల్లీ- నవభూమి:** బహుముఖ ప్రజ్ఞాశాలి, మాజీ ప్రధాని, తెలుగువారి ముద్దు బిడ్డ పీవీ నరసింహారావు సేవలకు.. మరణించిన 20 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యాలయంలో చోటు దక్కింది. సంక్షోభ సమయంలో ప్రధానిగా, గాంధీయేతర కాంగ్రెస్ అధ్యక్షుడిగా తన చాకచక్యంతో సమర్థవంతంగా బాధ్యతలు నెరవేర్చిన పీవీకి.. మరణించిన తర్వాత పార్థివదేహాన్ని ప్రధాన కార్యాలయంలోకి అనుమతించకుండా అవమానించింది కాంగ్రెస్ పార్టీ. అప్పటి నుంచి కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో పీవీ ఫొటోలను నిషేధించింది. గతేడాది మాజీ ప్రధాని పీవీకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించడంతో కాంగ్రెస్, బీజేపీల మధ్య మాటల యుద్ధం మొదలైంది. దీంతో ఉద్దేశపూర్వకంగా పీవీ సేవలను విస్మరించిందనే తీవ్ర విమర్శలు అంతటా వ్యక్తమయ్యాయి.అయితే, ఐదు దశాబ్దాల పాటు ఢిల్లీలోని అక్బర్ రోడ్డు 24వ నంబర్ బంగ్లాలో ఏఐసీసీ కార్యకలాపాలు సాగిస్తూ వచ్చిన కాంగ్రెస్..తాజాగా పార్టీ ప్రధాన కార్యాలయాన్ని వేరే చోటుకి మార్చింది. ఆరు అంతస్తుల్లో అత్యాధునిక సౌకర్యాలతో నూతన పార్టీ కార్యాలయాన్ని నిర్మించింది. ఈ నేపథ్యంలో పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలందించిన ప్రముఖ నాయకుల చారిత్రక విజయాలు, రచనలు, నిర్ణయాలను చిత్రాల ద్వారా కార్యాలయంలో పొందుపర్చింది. ప్రభుత్వ బంగ్లాల్లో పార్టీ కార్యాలయాలు ఉండకూడదని గతంలో కేంద్రం నిర్ణయం తీసుకోవడంతో సొంత భవనాలు నిర్మించుకున్నాయి అన్ని పార్టీలు. అందువల్ల ప్రధాన ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ కూడా తమ ప్రధాన కార్యాలయాన్ని '24 అక్బర్ రోడ్' నుంచి '9%బా% కోట్లా మార్గ్'కు తరలించింది. కొత్తగా నిర్మించిన కార్యాలయానికి 'ఇందిరా భవన్' అని నామకరణం చేశారు. దీన్ని పార్టీ అగ్రనేత సోనియాగాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు ప్రధానమంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, రావు, మన్మోహన్ సింగ్‌ల పాలనలో సాధించిన విజయాలు, సంస్కరణలపై ప్రత్యేక వీడియో ప్రసారం చేశారు.

పార్టీ ప్రధాన కార్యాలయానికి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పేరు పెట్టినప్పటికీ, పార్టీ ఆవిర్భావం నుంచి సేవలందించిన ప్రముఖ నాయకుల విజయాలను ఫొటో గ్యాలరీ రూపంలో కార్యాలయంలో భద్రపరిచింది. దీన్ని బట్టి కొత్త కార్యాలయంలో గాంధీ-నెహ్రూ కుటుంబంతో పాటు ఇతర నాయకుల సహకారానికి గుర్తింపు లభిస్తుందనే సంకేతం ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ కొత్త కార్యాలయంలో పీవీ ఫొటోలివే..పీవీ గారు వెదురు కుర్చీపై కూర్చున్న ఒక బ్లాక్ అండ్ వైట్ ఫొటో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. మరొక దాంట్లో రాష్ట్రపతి భవన్‌లోకి దక్షిణ కొరియా అధ్యక్షుడు కిమ్ యంగ్ సామ్‌ను అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మతో కలిసి స్వాగతిస్తున్నారు. దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు దిగిన బ్లాక్ అండ్ వైట్ ఫొటోలోనూ కనిపిస్తారు. అదే ఫ్రేమ్‌లో యువకుడిగా ఉన్న మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను చూడవచ్చు.

# హమ్మయ్య.. ఎట్టకేలకు పని చేస్తున్న రైల్వే వెబ్‌సైట్..

**న్యూఢిల్లీ-నవభూమి:** మెయింటెనెన్స్ కారణంగా నిలిచిపోయిన ఐఆర్‌సీటీసీ ఆన్‌సేవలు తిరిగి పునరుద్ధరించారు. ఈ విషయాన్ని రైల్వే అధికారులు ప్రకటించారు. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ) వెబ్‌సైట్ సోమవారం ఉదయం కొన్ని గంటపాటు పనిచేయలేదు. దీంతో ఆన్‌లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకోవడాని ప్రయత్నించిన వినియోగదారులు అవస్థలు పడ్డారు. మెయింటెనెన్స్ యాక్టివిటీ కారణంగా ఇ-టికెటింగ్ సేవ చాలా సమయం పని చేయలేదు. దీంతో సోషల్ మీడియా వేదికగా తాము ఎదుర్కొంటున్న సమస్యను రైజ్ చేశారు కస్టమర్లు.వెబ్‌సైట్‌కి లాగిన్ అయిన తర్వాత వినియోగదారులు.. 'మెయింటెనెన్స్ యాక్టివిటీ కారణంగా, తదుపరి ఒక గంట వరకు ఇ-టికెటింగ్ సేవ అందుబాటులో ఉండదు. దయచేసి తర్వాత ప్రయత్నించండి. రద్దు/ఫైల్ కోసం, దయచేసి కస్టమర్ కేర్ నంబర్‌కు కాల్ చేయండి. 14646, 0755-6610661 0755-4090600 లేదా etickets@irctc.co.inకి మెయిల్ చేయండి.' అంటూ మెసేజ్ డిస్‌ప్లే అయ్యింది. దీంతో వినియోగదారులు చాలా ఇబ్బంది పడ్డారు. సర్వర్ డౌన్ కారణంగా ఆన్‌లైన్ బుకింగ్, రద్దు, తత్కాల్ టికెట్ బుకింగ్ సేవలు నిలిచిపోయాయి. ఈ ఘటనతో చాలా మంది వినియోగదారులు సోషల్ మీడియాలో తమ అసంతృప్తిని, నిరాశను వ్యక్తం చేశారు.

## సరిహద్దుల్లో త్వరలో సమగ్ర డ్రోన్ విధ్వంసక వ్యవస్థ

**న్యూఢిల్లీ-నవభూమి:** సరిహద్దుల్లో భద్రతను పటిష్ఠం చేసేందుకు త్వరలో సమగ్ర డ్రోన్ విధ్వంసక విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆదివారం రాజస్థాన్‌లో జోధ్‌పూర్‌లోని బీఎస్‌ఎఫ్ ట్రైనింగ్ క్యాంప్‌లో నిర్వహించిన బీఎస్‌ఎఫ్ 60వ రైజింగ్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లేజర్ యాంటీ డ్రోన్ గన్ మౌంటెడ్ మెకానిజం మంచి ఫలితాలు ఇచ్చిందని, దీని వల్ల పంజాబ్‌లో పాకిస్థాన్‌తో సరిహద్దు ప్రాంతంలో శత్రు డ్రోన్ల గుర్తింపు, కూల్చివేతలు 3 శాతం నుంచి 55 శాతానికి పెరిగాయని అన్నారు.

రాబోయే రోజుల్లో శత్రువుల నుంచి డ్రోన్ల ముప్పు మరింత పెరగనుందని, దాన్ని ఎదుర్కొనేందుకు బీఎస్ఎఫ్‌లో సమగ్ర డ్రోన్ వి?ధ్వంసక విభాగాన్ని తీసుకురానున్నట్లు అమిత్ షా వెల్లడించారు.

# మీ స్మార్ట్‌ఫోన్‌లో ఫేక్ యాప్‌లను ఇలా గుర్తించి, తొలగించుకోండి..



**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రస్తుతం దేశంలో సైబర్ క్రైమ్ ఘటనలు క్రమంగా పెరుగుతున్నాయి. కష్టపడి సంపాదించిన సొమ్మును సైబర్ నేరగాళ్లు లూటీ చేస్తున్నారు. ఇలాంటి వార్తలు ప్రతిరోజూ వందల సంఖ్యలో వస్తున్నాయి. ఈ క్రమంలో నిరక్షరాస్యులు మాత్రమే కాదు, చదువుకున్న వారు సైతం తమ సంపాదనను కోల్పోతున్నారు. ఈ క్రమంలో స్మార్ట్‌ఫోన్ వినియోగించే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సైబర్ నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో మీ ఫోన్‌లో ఉన్న హానికరమైన యాప్‌లను ఎలా తొలగించుకోవాలనే విషయాలను సైబర్ నిపుణులు సూచించారు.

**వ్యక్తిగత ఫోటోలు**

సైబర్ కేటుగాళ్లు బాధితులను స్కామ్ చేయడానికి పలు రకాల యాప్స్ ఉపయోగిస్తున్నారు. దీంతో వారు మీ వ్యక్తిగత ఫోటోలు లేదా వీడియోలకు యాక్సెస్ కలిగి ఉంటే వారి ద్వారా బ్లాక్ మెయిల్‌కు గురయ్యే ఛాన్స్ ఉంది. దీంతో ఈ ప్రమాదకరమైన యాప్‌ల గురించి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇటీవల టెలికమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్ మీ స్మార్ట్‌ఫోన్‌లో హానికరమైన యాప్‌ల కోసం ఎలా తనిఖీ చేయాలనే దానిపై ముఖ్యమైన వీడియోను షేర్ చేసింది.

ఈ ప్రమాదకర యాప్‌లను ఎలా స్కాన్ చేయాలనేది ఇక్కడ తెలుసుకుందాం

1. మీ ఫోన్‌లో Google Play స్టోర్‌ని ఓపెన్ చేయండి
2. ఎగువన కుడి మూలలో ఉన్న మీ ప్రొఫైల్ చిహ్నంపై క్లిక్ చేయండి
3. కనిపించే మెను నుండి "ప్లే ప్రొటెక్ట్" ఆప్షన్ ఎంచుకోండి
4. తదుపరి స్క్రీన్‌లో "స్కాన్"పై క్లిక్ చేయండి
5. అప్పుడు స్కానర్ మీ ఫోన్‌ని తనిఖీ చేస్తుంది.
6. ఆ తర్వాత ఏదైనా హానికరమైన యాప్‌లు కనుగొనబడితే అప్పుడు మీకు స్కానర్ తెలియజేస్తుంది

**సురక్షితంగా ఉంచుకోవచ్చు**

ఈ దశలను అనుసరించడం ద్వారా మీరు స్కామ్ యాపుల నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకుంటారు. దీంతోపాటు మీ వ్యక్తిగత సమాచారాన్ని కూడా సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఈ అంశంపై ప్రస్తుతం డిపార్ట్‌మెంట్ చురుగ్గా పనిచేస్తోంది. వివిధ గ్రూపులతో సంప్రదింపులు కూడా జరిపామని అధికారులు పేర్కొన్నారు. టెలికమ్యూనికేషన్స్ రెగ్యులేటర్‌కు అవసరమైన మార్పులు చేసే అధికారాన్ని కూడా పరిశీలిస్తున్నారు.

**రూ. 10 కోట్లు**

నవంబర్ 2024లో ఢిల్లీలో రిటైర్డ్ ఇంజనీర్ సైబర్ మోసానికి గురై రూ. 10 కోట్లు పోగొట్టుకున్నాడు. ఇంజనీర్ అయినప్పటికీ సైబర్ నేరగాళ్లు ఆ వ్యక్తిని ఎనిమిది గంటలపాటు డిజిటల్‌గా అరెస్టు చేయగలిగారు. ఈ మోసంలో ఆయన జీవిత పొదుపును మొత్తం లాగేశారు. ఆయన కుటుంబం బాగా చదువుకుంది. విదేశాలలో ఉంది. అయినప్పటికీ కూడా ఈ సైబర్ నేరం నుంచి తప్పించుకోలేకపోయాడు.

# బెంగళూరు ఎయిర్ పోర్టులో ఖరీదైన వాచీల్ని దర్జాగా కొట్టేశాడు



**న్యూఢిల్లీ- నవభూమి:** బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్ర మయంలో ఒక విదేశీ దొంగ ప్రదర్శించిన చేతివాటం షాకింగ్ గా మారింది. ఖరీదైన వాచీలను ఇట్టే కొట్టేసిన ఈ ఘనుడు.. సదరు షాపులోని వ్యక్తికి.. 'మీరు నన్నెప్పటికి మర్చిపోలేరంటూ' వ్యాఖ్యానించి వెళ్లిపోయాడు. అయితే.. అతడి మాటల్లోని అసలు అర్థం నాలుగురోజులకు కానీ అర్థం కాని పరిస్థితి. షాకింగ్ గా మారిన ఈ ఉదంతంలోకి వెళితే.. సదరు విదేశీ దొంగ చేతివాటం టాలెంట్ ఎంతన్నది అర్థమవుతుంది. బ్రెజిల్ కు చెందిన 34 ఏళ్ల ఒక విదేశీ ప్రయాణికుడు.. తన స్వదేశానికి వెళ్లేందుకు బెంగళూరు కెంపగౌడ అంతర్జాతీయ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఎయిర్ పోర్టులోని ఒక లగ్జరీ వాచ్ దుకాణానికి వెళ్లాడు. అక్కడి సేల్స్ మెన్ అతడికి వాచీలను చూపించాడు. ఈ క్రమంలో ఒక వాచ్ ను కొనుగోలు చేశాడు. మరిన్ని వాచ్ లను చూపించాలని కోరాడు. ఆ పనిలో సేల్స్ పర్సన్ మునిగిపోయిన సమయంలో రూ.94 వేలకు పైనే విలువైన ఒక ఫ్రెడ్రిక్ కాన్ స్టాంట్ వాచ్ ను కొట్టేశాడు. పూర్ణిమా రావు సంచలనం గంట పాటు అక్కడే ఉండి మరో మూడు ఖరీదైన వాచ్ లను కొనుగోలు చేశాడు. తన ప్లాన్ లో భాగంగా తన పాస్ పోర్టు.. బోర్డింగ్ పాస్ లను షాప్ కౌంటర్ వద్ద వదిలేసి.. బయటకు వచ్చాడు. తర్వాత తాను హడావుడిలో తన పాస్ పోర్టు.. బోర్డింగ్ పాస్ లను మర్చిపోయినట్లుగా పేర్కొంటూ కౌంటర్ వద్దకు వచ్చి.. చేతి వాటాన్ని ప్రదర్శించి రూ.2.4 లక్షల విలువైన వాచ్ ను కొట్టేశాడు. తిరిగి వెళ్లే టైంలో.. తనను ఎప్పటికి మర్చిపోలేరని.. బెస్టు ఫారిన్ కస్టమర్లలో తాను ఒకడిగా ఎప్పటికి మిగిలిపోతానంటూ అక్కడి సిబ్బందికి మాటలు చెప్పేసి.. చల్లగా జారుకున్నాడు. ఈ ఉదంతం జరిగిన రెండు రోజులకు షోరూంలో స్టాక్ ఆడిట్ జరిగింది. ఈ క్రమంలో ఖరీదైన వాచీలు కనిపించకుండా పోయిన విషయాన్ని గుర్తించారు. వెంటనే.. సీసీ కెమేరా ఫుటేజ్ ను పరిశీలించగా.. బ్రెజిల్ ప్రయాణికుడి ఘనకార్యం బయటకు వచ్చింది. దీంతో.. షాప్ యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇచ్చింది. మొత్తంగా చూస్తే.. నిందితుడు రూ.8 లక్షల విలువైన నాలుగు వాచ్ లను కొనగా.. రూ.3.3 లక్షల విలువైన రెండు వాచీలను కొట్టేసినట్లుగా గుర్తించారు.

# సైఫ్ అలీఖాన్‌పై దాడి.. ఆందోళనలో కరీనా కపూర్



**న్యూఢిల్లీ- నవభూమి:** బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దుండగుడు దాడి చేసిన ఘటనతో ఆయన భార్య కరీనా కపూర్ తీవ్ర ఆందోళన చెందారు. ఆ క్రమంలో ఈ ఘటన ఎలా చోటు చేసుకుందంటూ.. తన నివాసంలో పని చేసే సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. ఈ సంఘటన జరిగిన తీరును కరీనా కపూర్‌కు ఈ సందర్భంగా వారు వివరించారు. కరీనా కపూర్.. తన నివాసంలోని పని వారుతో మాట్లాడుతోన్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ దాడి జరిగిన సమయంలో కరీనా కపూర్ ఇంట్లో లేరు. ఈ దాడి ఘటనపై సమాచారం అందుకున్న ఆమె హుటాహుటిన తన ఇంటికి చేరుకున్నారు. ఈ ఘటనపై సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్ టీమ్‌లు స్పందించాయి. ఇది ఊహించని పరిణామమని స్పష్టం చేశాయి.

ఇక కరీనా టీమ్ స్పందిస్తూ.. గత రాత్రి సైఫ్ అలీఖాన్, కరీనా కపూర్ నివాసంలో చోరీ యత్నం జరిగిందని పేర్కొంది. ఈ ఘటనలో సైఫ్ చేతికి గాయాలయ్యాయని.. ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపింది. కుటుంబ సభ్యులంతా క్షేమంగా ఉన్నారని వివరించింది. అయితే మీడియాతోపాటు అభిమానులు సంయమనం పాటించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది. ఈ వ్యవహారంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని ప్రకటించింది.

మరోవైపు సైఫ్ అలీఖాన్ ఆరోగ్యంపై లీలావతి ఆసుపత్రి సీనియర్ వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. ఆయనకు శస్త్ర చికిత్స చేశామని తెలిపారు. ప్రాణాపాయం లేదని ఈ హెల్త్ బులెటిన్‌లో స్పష్టం చేశారు.గురువారం తెల్లవారుజామున సైఫ్ అలీఖాన్ నివాసంలో చోరీకి పాల్పడేందుకు దుండగుడు ప్రవేశించాడు. దీంతో ఇంట్లో అలికిడి కావడంతో.. సైఫ్ అలీఖాన్ మెల్కొన్నారు. ఆ దండగుడిని పట్టుకునేందుకు ప్రయత్నించాడు. ఆ క్రమంలో ఇద్దరి మధ్య చిన్న పాటి ఘర్షణ చోటు చేసుకుంది. ఆ క్రమంలో సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు.ఇంతలో సైఫ్ అలీఖాన్ బిగ్గరగా అరవడంతో.. దుండగుడు అక్కడినుంచి పరారయ్యారు. అదే సమయంలో కుటుంబ సభ్యులు అప్రమత్తమై.. అతడిని లీలావతి ఆసుపత్రికి తరలించిన సంగతి తెలిసిందే. ఇంకోవైపు ఈ ఘటనపై పోలీసుల కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అందులోభాగంగా సీసీ ఫుటేజ్‌లను వారు పరిశీలిస్తున్నారు. అందులోభాగంగా సైఫ్ అలీఖాన్ ఎదురింటిలోని సీసీ ఫుటేజ్‌ను వారు పరిశీలించారు. అందులో దుండగుడిని పోలీసులు గుర్తించారు. అతడిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. అలాగే సైఫ్ అలీఖాన్ నివాసంలో నిందితుడి వేలి ముద్రలను సైతం పోలీసులు సేకరించారు.

# అత్యధిక జనాభా గల నగరం.. ప్రయాగ్‌రాజ్ ప్రపంచ రికార్డు..



**న్యూఢిల్లీ- నవభూమి:** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళా జనసంద్రంతో హోరెత్తిపోతోంది. 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే అరుదైన మహా కుంభం కావడంతో దేశవిదేశీ భక్తులు, సాధువులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. జనవరి 16 పుష్య పౌర్ణమి భోగి పండుగ నాడు కుంభమేళా ప్రారంభం కాగా.. మకర సంక్రాంతి రోజున రికార్డు స్థాయిలో భక్తులు త్రివేణి సంగమానికి హాజరయ్యారు. ఇసుక వేసినా రాలదనే స్థాయిలో ఆ ప్రాంతమంతా భక్తకోటితో కిక్కిరిపోయింది. దీంతో.. ప్రయాగ్‌రాజ్ జనాభా ఒక్కసారిగా విపరీతంగా పెరిగిపోయింది. ఆ ఒక్కరోజునే ఏకంగా 4 కోట్ల మందికిపైగా ప్రజలు ప్రయాగ్‌రాజ్‌లో అమృత స్నానాలు చేసినట్లు ప్రభుత్వ నివేదికలు వెల్లడించాయి. దీనికి తోడు జిల్లా జనాభా 70 లక్షలను కూడా కలుపుకుంటే..ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన నగరంగా ప్రయాగరాజ్ నిలిచినట్లైంది.

జనవరి 16న ప్రారంభైన ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళాకు జనాలు పోటెత్తుతున్నారు. ఈ 45 రోజుల్లో 40 కోట్ల మందికి పైగా పవిత్ర స్నానాలు చేస్తారని అంచనా. తొలిరోజునే 1.75 కోట్ల మంది భక్తులు హాజరయ్యారు. రెండో రోజు మకర సంక్రాంతి సందర్భంగా ఇంతకు రెట్టింపు సంఖ్యలో తరలివచ్చారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ నివేదికల ప్రకారం.. మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా సుమారు 3.5 కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమంలో అమృత స్నానాలు చేశారు. కనివినీ ఎరుగని రీతిలో భక్తులు తరలిరావడంతో ఒక్కసారిగా ప్రయాగ్‌రాజ్ జనాభా ఒక్కసారిగా పెరిగిపోయి..ఆ ఒక్కరోజు ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన నగరంగా రికార్డు సృష్టించింది. జపాన్ రాజధాని టోక్యోనే ఇప్పటివరకూ ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన నగరం. కానీ, మహాకుంభమేళా ఎఫెక్ట్‌తో మకర సంక్రాంతి రోజున ప్రయాగ్‌రాజ్ ఆ రికార్డును బద్దలు కొట్టింది. జనవరి 15 కనుమ రోజున 3 కోట్లమందికిపైగా త్రివేణి ఘాట్‌లో స్నానాలు చేయగా.. ఈ మూడు రోజుల్లో 8 కోట్ల మందికి పైనే మహా కుంభమేళాకి వచ్చినట్లు అంచనా. మహా కుంభమేళాలో మొత్తం 6 పుణ్యస్నానాలు ఉంటాయి. వాటిలో మూడు అమృత స్నానాలు. ఇప్పటికే భోగి, మకర సంక్రాంతి సందర్భంగా రెండు పూర్తవగా..మిగిలిన నాలుగు జనవరి 29 మౌని అమావాస్య నాడు, వసంత పంచమి పురస్కరించుకుని ఫిబ్రవరి 3న, మాఘ పూర్ణిమ సందర్భంగా ఫిబ్రవరి 12న, ఫిబ్రవరి 26 మహాశివరాత్రి నాడు చివరి రాజ స్నానం జరుగుతుంది. కాబట్టి, వచ్చేనెల మరోసారి అత్యధిక ప్రపంచ రికార్డు సాధిస్తుందేమో చూడాలి.

# పొలంలో పడిన 'ఏనుగు బెలూన్'



**చెన్నై-నవభూమి:** పొంగల్ పండుగ(ఇసందర్భంగా కోయంబత్తూరు జిల్లా పొల్లాచ్చిపట్టి మైదానంలో రాష్ట్ర పర్యాటక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బెలూన్ల పండుగలో అపశ్రుతి జరిగింది మంగళవారం ఉదయం ప్రారంభమైన ఈ పోటీలలో ఫ్రాన్స్, బ్రెజిల్, వియత్నాం సహా ఎనిమిది దేశాల నుండి తెప్పించిన ఏనుగు, పులి, ఎలుగుబంటి, ఎద్దు తదితర ఆకారాల పెద్ద పెద్ద బెలూన్లను ఎగురవేశారు. ఆ సందర్భంగా ఏనుగు ఆకారంలో ఉన్న బెలూన్ ఎగిరింది. ఇందులో విదేశీ ఆడ, మగ పైలెట్లు, వారితో ఇద్దరు బాలికలు ప్రయాణించారు.

ఆచ్చిపట్టి మైదానం నుండి 3. కి.మీ. వరకు ఆకాశంలో ఎగిరిన తర్వాత కిందకు దింపాలని అనుకున్నారు. అయితే ఉన్నట్టుండి గాలి వేగం అధికం కావటంతో ఆ బెలూను దిశ తప్పి 30 కి.మీ.ల మేర ప్రయాణించి కేరళ రాష్ట్రం కన్నిమారి ముల్లతట్టు అనే ప్రాంతంలోని పంటపొలంలో దిగింది. అదృష్టవశాత్తూ ఆ బెలూన్‌లో ప్రయాణించిన నలుగురికి ఎలాంటి ప్రాణాపాయం కల గలేదు. స్థానికులు పొలంలో పడిన బెలూన్‌ను చూసేందుకు వచ్చారు. ఆలోగా బెలూన్ ఫెస్టివల్ నిర్వాహకులు ఆ ప్రాంతానికి హుటాహుటిన చేరుకుని బెలూన్‌లో చిక్కుకున్న నలుగురిని వెలికి తీశారు.

# మాజీ సీఎం శపథం.. వచ్చే పండుగ నాటికి డీఎంకే సమాధి



**చెన్నై- నవభూమి:** వచ్చే యేడాది సంక్రాంతికల్లా డీఎంకేని కూకటి వేళ్లతో సహా పెకలిస్తామని, రాష్ట్రం నుంచి ఆ పార్టీని తరిమికొడతామని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి శపథం చేశారు. అన్నాడీఎంకే సేలం సబర్బన్ శాఖ ఆధ్వర్యంలో వీరపాండి అసెంబ్లీ నియోజకవర్గపరిధిలోని పుత్తూరు ప్రాంతంలో బుధవారం ఉదయం నిర్వహించిన సంక్రాంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఓ రైతు బిడ్డగా తాను సంక్రాంతి(వేడుకల్లో పాల్గొనటం తనకెంతో ఆనందంగా ఉందని,రాష్ట్రంలో డీఎంకే(వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, వచ్చే పొంగల్ నాటికి ఆ పార్టీని కూకటి వేళ్లతో కూల్చిపడేస్తామని అన్నారు. తన హయాంలో ప్రారంభించిన పశుసంవర్ధక పరిశోధనా కేంద్రాన్ని మూడేళ్లుగా ప్రారంభించకుండా కాలయాపన చేసిన డీఎంకే ప్రభుత్వం శాసనసభలో ఆ విషయాన్ని తాను ప్రస్తావిస్తాననే భయంతో ప్రారంభోత్సవం జరిపిందని చెప్పారు. పార్టీ శ్రేణులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఈపీఎస్ వచ్చే యేడాది జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలకు పార్టీ కార్యకర్తలంతా వెంటనే ప్రచార కార్యక్రమాలను ప్రారంభించాలని పిలుపునిచ్చారు.

# శబరిమలలో పంపా నుంచి సన్నిధి వరకు సీసీ కెమెరాలు

**న్యూఢిల్లీ-నవభూమి:** శబరిమల, డిసెంబరు 8: శబరిమలలో మొట్టమొదటి సారిగా.. పంపా బేస్ క్యాంప్ నుంచి సన్నిధానం వరకు ప్రతి అంగుళం కవర్ అయ్యేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. పంపా నుంచి శరణ్‌గుత్తి వరకు రెండువైపులా మార్గాలతోపాటు.. నడపండల్, పదునెట్టాంబడి, సన్నిధానం, భస్మకులం ప్రాంతాల్లో మొత్తం 258 హెచ్‌డీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. వీటిని రేయింబవళ్లు పర్యవేక్షించేలా ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.

# నేను అందుకే సినిమాలు చేయట్లేదు : బ్రహ్మానందం



కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మ ఆనందం' వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది ఈ చిత్రం.అయితే ఈ సినిమా వేడుకలో పాల్గొన్న బ్రహ్మి మాట్లాడుతూ.. తాను సినిమాలు చేయడం లేదని ఈ మధ్య కొందరూ అంటున్నారు. అలాగే బ్రహ్మి బాగానే చేస్తున్నాడు కానీ ఇంతకుముందు చేసినట్లు చేయట్లేదు అని కామెంట్లు కూడా వినిపించాయి. అయితే దీనికి కారణం నా వయసు. మన వయసును మనం దృష్టిలో పెట్టుకోవాలి. ఎందుకంటే ఇంతకుముందు చేసినట్లు ఇప్పుడు చేయాలంటే కుదరదు. ఇంతకుముందు చాలా యాక్టివ్‌గా చేసేవాడిని కానీ ఇప్పుడు అలా లేదు. అందుకే సినిమాలు తగ్గించాను. అంతేగానీ నాకు అవకాశాలు రాకపోవడం.. లేదా చేయలేక కాదు.. 30 ఇయర్స్ ఇండస్ట్రీ అన్న పదాలు మెడలో తగిలించుకోవడానికే పనికి వస్తాయి. అందుకే ఎప్పటికప్పుడు మనల్ని మనం చెక్ చేసుకుంటూ ఉండాలి అంటూ బ్రహ్మి చెప్పుకోచ్చాడు.

నవచిత్ర





## మీనాక్షితో మామూలుగా ఉండదంతే..!

తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన మరో కొత్త భామ మీనాక్షి చౌదరి. ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన మీనాక్షి చౌదరి ఆ సినిమాతో ఆడియన్స్‌ని అలరించగా హిట్ 2తో పాటు వరుస క్రేజీ ఛాన్స్‌లు అందుకుంది. ఓ పక్క యువ హీరోలతో నటిస్తూ స్టార్ సినిమాల్లో కూడా ఛాన్స్ అందుకుంటుంది అమ్మడు. తెలుగులో సూపర్ స్టార్ మహేష్ తో గుంటూరు కారం, కోలీవుడ్ లో దళపతి విజయ్ తో కలిసి నటించిన మీనాక్షి లేటెస్ట్‌గా విక్టరీ వెంకటేష్‌తో కలిసి సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా సక్సెస్ తో మీనాక్షి పేరు మరోసారి హైలెట్‌గా నిలిచింది. మీనాక్షి కేవలం గ్లామర్ పాత్రలే కాకుండా కంటెంట్ ఉన్న సినిమాలు చేస్తూ వస్తుంది.

సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో వెంకటేష్ ఎక్స్ లవర్‌గా చేసిన మీనాక్షి చౌదరి ఒక డెంటల్ డాక్టర్ అని ఎవరికీ తెలియదు. ఆమె ప్రొఫెషనల్ డెంటల్ డాక్టర్ అని రీసెంట్ ఇంటర్వ్యూలో వెల్లడించింది.అంతేకాదు 2018 లో ఫెమినా మిస్ ఇండియా పోటీలో కూడా హర్యానా నుంచి వచ్చిన అమ్మడు మిస్ ఇండియా గ్రాండ్ ఇంటర్నేషనల్ టైటిల్ గెలుచుకుంది. ఇక అమ్మడు ప్రతి ఒక్కరు జీవితంలో హార్డ్ వర్క్, డిసిప్లేన్ ఈ రెండు పాటిస్తే కచ్చితంగా సక్సెస్ వస్తుందని అంటుంది మీనాక్షి. అంతేకాదు ప్రతి విషయంలో మన పద్ధతి అవతల వారికి ఎలా ఉందో అన్నది చూసుకోవాలని అంటుంది. ఫీల్డ్ ఏదైనా సరే ఇవి పాటిస్తే సక్సెస్ అందుకుంటామని అన్నది.ఇక చిన్నప్పటి నుంచి డాక్టర్, మిస్ ఇండియా కోరికలు నెరవేరాయని.. ఐతే సివిల్ సర్వెంట్ అవ్వాలని ఉండేదని కూడా చెప్పుకొచ్చింది అమ్మడు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మరో హిట్ తన ఖాతాలో వేసుకున్న అమ్మడు కెరీర్ లో ఇప్పుడు మరింత జాగ్రత్త పడాలని చూస్తుంది. ఈమీనాక్షికి రాబోతున్న సినిమాలతో కూడా ఇదే లక్ కొనసాగితే తప్పకుండా అమ్మడు కూడా టాప్ లీగ్‌లోకి వచ్చే ఛాన్స్ ఉంటుంది. మీనాక్షికి వచ్చిన ఈ లక్కీ ఛాన్స్

## అందమైన చీర కట్టులో ఆన్ స్క్రీన్ మహానటి



ఈ తరం ప్రేక్షకులు మహానటి సావిత్రిని చూడలేదు.. కానీ ఆమెను కీర్తి సురేష్‌లో చూసి ఆమె జీవిత చరిత్రను 'మహానటి' సినిమాతో తెలుసుకున్నారు. తమిళ్ సినిమా ఇండస్ట్రీ నుంచి తెలుగు సినిమా ఇండస్ట్రీకి నేను శైలజతో వచ్చి మంచి గుర్తింపు దక్కించుకోవడంతో పాటు, మొదటి సినిమాతోనే స్టార్‌గా నిలిచింది. మహానటి సినిమా తర్వాత పాన్ ఇండియా స్థాయి సినిమా హీరోయిన్‌గా ఈ అమ్మడు నిలిచింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ కీర్తి సురేష్ సొంతం అంటూ ఆమె ఫ్యాన్స్‌తో పాటు, సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. అందమైన రూపం కలిగి ఉన్న కీర్తి సురేష్ ఎలాంటి డ్రెస్‌లు వేసినా భలే అందంగా ఉంటుంది. ఆమె ఫిజిక్‌కి ప్రతి ఒక్క ఔట్ ఫిట్ భలే సెట్ అవుతాయని టాక్ ఉంది. అందుకే కీర్తి సురేష్ మోడ్రన్ డ్రెస్‌తో పాటు, మంచి ఔట్ ఫిట్ ఏది అయినా ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా చీర కట్టులో కీర్తి సురేష్ మెరిసింది. ప్రస్తుతం పెళ్లికి రెడీ అవుతున్న కీర్తి సురేష్ చీర కట్టు ఫోటోలను సోషల్ మీడియా ద్వార షేర్ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. విభిన్నమైన డిజైనర్ మోడ్రన్ చీరలో కీర్తి సురేష్ కనిపిస్తోంది. కీర్తి సురేష్ యొక్క అందం ఈ చీర కట్టులో మరింత పెరిగింది అంటూ కామెంట్స్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. సైడ్ యాంగిల్, స్ట్రైట్ యాంగిల్.. ఇలా ఏ యాంగిల్ చూసినా కీర్తి సురేష్ అందం అంతకు మించి అన్నట్లుగా అనిపిస్తుంది అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఉన్నారు. పెళ్లికి ముందు కీర్తి సురేష్ నుంచి వచ్చిన ఈ ఫోటోలు ఆమె మొహంలో పెళ్లి కల వచ్చినట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. కీర్తి సురేష్ తన చీర కట్టు ఫోటోలతో గతంలో చాలా సార్లు వైరల్ అయ్యింది. ఇప్పుడు అంతకు మించి అన్నట్లుగా ఈ చీర కట్టులో అందంగా కనిపిస్తుంది. బాలీవుడ్‌లో బేబీ జాన్ సినిమాలో మొదటి సారి హద్దులు దాటి అందాల ప్రదర్శన చేసిన ఈ అమ్మడు భలే ముద్దుగా ఉంది అంటూ హిందీ ప్రేక్షకులతోనూ అనిపించుకుంది. ముందు ముందు మరింతగా అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేసి సౌత్‌లో మరింతగా ఈ అమ్మడు ఆకట్టుకోవాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. పెళ్లికి ముందు కీర్తి సురేష్ అందాల బాంబు పేల్చడం పట్ల కొందరు ప్రశంసలు కురిపిస్తూ ఉంటే కొందరు మాత్రం పెదవి విరుస్తున్నారు. పెళ్లి తర్వాత ఏమాత్రం గ్యాప్ ఇవ్వకుండా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తానంటూ చెప్పుకొచ్చింది. మరి తెలుగులో ఈ అమ్మడు చేయబోతున్న తదుపరి సినిమా ఏంటో చూడాలి.

## అందాల నభా అందమైన వర్కౌట్ లుక్



వజ్రకాయ అనే కన్నడ సినిమాతో సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ నభా నటేష్. తెలుగులో ఈ అమ్మడు సుధీర్ బాబుతో కలిసి నన్ను దోచుకుందువటే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. 2018లో విడుదల అయిన ఆ సినిమాతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. ముఖ్యంగా అందంతోనే కాకుండా నటనతో విమర్శకుల ప్రశంసలు దక్కించుకుని మంచి నటి అని కితాబు పొందింది. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ప్రతిభ ఉన్న నటి అంటూ నిరూపించుకున్న నేపథ్యంలో ఈ అమ్మడికి టాలీవుడ్ నుంచి వరుసగా ఆఫర్లు దక్కాయి. తెలుగులో ఈ అమ్మడు మొదటి సినిమాతో పాజిటివ్ టాక్ దక్కించుకుని, ఇస్మార్ట్ శంకర్‌తో కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకుంది. బాడీ లాంగ్వేజ్‌తో పాటు, డైలాగ్ డెలవరీ భలే ఉంది అంటూ అందరితోనూ మెప్పు పొందింది. ఇక టాలీవుడ్‌లో ఈ అమ్మడు వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు అని అంతా భావించారు. అయితే ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత కరోనా వల్ల నభా నటేష్‌కి ఎక్కువ ఆఫర్లు దక్కలేదు. దాంతో మళ్లీ డౌన్ అయ్యింది. ఇప్పుడు కాస్త బిజీగా సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడి రచ్చ కంటిన్యూ చేస్తోంది. ఈ నెంబర్ అసలు ఊహించలేదుగా.. రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం ద్వారా వార్తల్లో ఉండే నభా నటేష్ మరోసారి తన అందమైన రూపంతో ఆకట్టుకుంది. ఆకట్టుకునే అందంతో పాటు ఆహా అనిపించే స్థాయిలో ఈ అమ్మడి యొక్క లుక్ ఉండటంతో టాలీవుడ్‌తో పాటు ఇతర భాషల్లోనూ ఈ అమ్మడి యొక్క ఫోటోలు వీడియోలు వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా ఈమె జిమ్‌లో ఉన్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. వర్కౌట్ డ్రెస్‌లోనే ఉన్న నభా నటేష్ మిర్రర్ సెల్ఫీలు తీసుకుని సోషల్ మీడియా ద్వారా షేర్ చేసింది. బక్క పలుచని ఈ అమ్మడు సెల్ఫీ భలే అందంగా ఉంది. ముఖ్యంగా నడుము అందం చూపిస్తూ ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. జిమ్‌లో ఇంతటి అందం ఉంటే ఇతరులు వర్కౌట్స్ ఎలా చేస్తారంటూ కొందరు సరదాగా కామెంట్స్ చేస్తూ ఉన్నారు. ఇంతటి అందగత్తెకు దక్కాల్సిన ఆఫర్లు దక్కడం లేదు, ముందు ముందు అయినా ఈమెకు సినిమాల్లో వరుసగా ఆఫర్లు రావాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ ఈమె ప్రస్తుతం సినిమాలు చేస్తూ ఉంది.

## 5 కిలోల బియ్యం, బ్రష్‌లు, సబ్బులు.. వాంఖడే గ్రౌండ్స్‌మెన్‌కు ఎంసీఏ బహుతులు



**ముంబై-నవభూమి:** ప్రపంచ క్రికెట్‌లో అత్యంత సంపన్న బోర్డు బీసీసీఐ కాగా రాష్ట్రాల క్రికెట్ అసోసియేషన్‌ల పరంగా చూస్తే ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసీఏ)ది ప్రత్యేక స్థానం. దేశవాళీలో ముంబై జట్టుకు, అక్కడి ఆటగాళ్లకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉంది.సంపాదనపరంగా ఎంసీఏకు ఆదాయం తక్కువేమీ కాదు. ఇటీవలే ఎంసీఏ ప్రఖ్యాత వాంఖడే క్రికెట్ మైదానం స్వర్ణోత్సవ వేడుక సందర్భంగా.. స్టేడియం నిర్వహణను చూసుకునే గ్రౌండ్ సిబ్బందికి 'సత్కారం' పేరుతోఎంసీఏ ఇచ్చిన బహుమతులపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.'జంబో గిఫ్ట్ హ్యాంపర్' పేరిట 178 మంది వాంఖడే సిబ్బందికి ఎంసీఏ పంపిణీ చేసిన ఆ కిట్‌లో.. ఐదు కిలోల బియ్యం, ఐదు కిలోల పప్పు, ఒక టీ షర్ట్, తువ్వాలు, పెన్నులు, సబ్బులు, కొబ్బరి నూనె, దువ్వెన, టూత్ బ్రష్, పేస్ట్, గొడుగు, బెడ్‌షీట్ వంటి కిరాణా కొట్టు సామాన్లున్నాయి. ఇది చూసిన సిబ్బంది అవాక్కై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## టీమ్ఇండియాలో ప్రక్షాళన షురూ.. పది పాయింట్లతో బీసీసీఐ పాలసీ



**ముంబై-నవభూమి:** గత నాలుగైదు నెలలుగా టెస్టులలో అత్యంత చెత్త ప్రదర్శన, ఐసీసీ వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ బెర్తును దక్కించుకోవడంలో విఫలమవడం, డ్రెస్సింగ్ రూమ్‌లో విభేదాలు, సీనియర్ల పేలవ ఆటతీరు నేపథ్యంలో బీసీసీఐ జట్టులో ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. భారత జట్టు ఆస్ట్రేలియా నుంచి తిరిగొచ్చాక.. కెప్టెన్ రోహిత్ శర్మ, హెడ్‌కోచ్ గౌతం గంభీర్‌తో పాటు కొంత మంది బోర్డు ముఖ్యులతో బీసీసీఐ సమీక్షా సమావేశం నిర్వహించింది.ఈ సమావేశంలో గంభీర్.. జట్టు ప్రక్షాళనలో భాగంగా పలు కీలక సూచనలు చేశాడు. వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటూ బీసీసీఐ గురువారం పది పాయింట్లతో కఠినమైన కొత్త పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం క్రికెటర్లందరూ ఈ నిబంధనలకు కట్టుబడి ఉండాలని బోర్డు స్పష్టంగా పేర్కొంది. ఇందుకు ఎవరూ అతీతులు కారని తెలిపింది.దేశవాళీ టోర్నీల్లో ప్రతీ ఒక్కరూ ఆడాల్సిందేనన్న బోర్డు.. జాతీయ జట్టుకు ఎంపికయ్యేందుకు ప్రదర్శనను పరిగణనలోకి తీసుకుంటామని కుండబద్దలు కొట్టింది. దేశవాళీల ద్వారా స్థానిక యువతకు స్టార్ క్రికెటర్లతో ఆడే అవకాశం లభిస్తుందని, తద్వారా వారి అనుభవం పనికొస్తుందని పేర్కొంది.

నవక్రీడ

## ఫిబ్రవరిలో డబ్ల్యూపీఎల్.. వడోదరలో మొదలై.. ముంబైలో ముగియనున్న టోర్నీ



**ముంబై-నవభూమి:** అమ్మాయిల ధనాధన్ క్రికెట్‌కు రంగం సిద్ధమైంది. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 3వ సీజన్ షెడ్యూల్ వచ్చేసింది. వచ్చే నెల 14 నుంచి మార్చి 15 దాకా నెల రోజుల పాటు పొట్టి క్రికెట్ వినోదాన్ని డబ్ల్యూపీఎల్ అందించనుంది. ఈ మేరకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) గురువారం డబ్ల్యూపీఎల్-3 షెడ్యూల్‌ను ప్రకటించింది. 20 లీగ్ మ్యాచ్‌లు, 2 నాకౌట్ మ్యాచ్‌లు (మొత్తం 22) జరుగబోయే ఈ మెగా టోర్నీని వడోదర, బెంగళూరు, లక్నో, ముంబై నగరాలలో నిర్వహించనున్నారు. గతేడాది ఢిల్లీ, బెంగళూరు, ముంబైలలో ఈ టోర్నీని నిర్వహించగా తాజాగా ఢిల్లీ స్థానంలో వడోదర, లక్నో చేరాయి. ఫిబ్రవరి 14న డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) గుజరాత్ జెయింట్స్‌తో మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభం కానుంది.

ఫిబ్రవరి 14న బరోడా (వడోదర)లో కొత్తగా నిర్మించిన బీసీఏ స్టేడియంలో తొలి ఆరు మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఐదు జట్లూ ఇక్కడ నుంచే తమ టైటిల్ వేటను మొదలుపెడతాయి. ఫిబ్రవరి 21 నుంచి బెంగళూరుకు షిఫ్ట్ అయ్యే ఈ టోర్నీలో మార్చి 1 వరకు 8 మ్యాచ్‌లు జరుగుతాయి.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**